భక్తి యోగం

# సర్వ దేవతా పూజ విధానము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శుభమస్తు శ్రీరస్తు అవిఘ్నమస్తు

# సర్వ దేవతా పూజా విధానము

*Published by*
**"ARADHANA"**
( A Monthly Religious Magazine )
Magazine Section

OFFICE OF THE COMMISSIONER,
ENDOWMENTS DEPARTMENT,
Tilak Road, *HYDERABAD–500 001.*

**Subsidised Price : Rs. 1-50**

# విషయసూచిక


| విషయము | | పేజీ |
|---|---|---|
| 1. సంస్కృతములో పూజా విధానము మూలము | .... | –15 |
| 2. పూజా విధానము సంస్కృతము మూలము తెలుగులో తాత్పర్యము | .... | 16–50 |
| 3. అనుబంధము - పురుష సూక్తము | .... | 51 |
| 4. ,, శ్రీ సూక్తము | .... | 53 |
| 5. ,, మంత్రపుష్పము | .... | 55 |



ముద్రణ :
సునీతా ఆర్ట్ ప్రింటర్సు, పంజాగుట్ట, హైదరాబాదు–500 004.

DONATED BY
P. Gopala Rao, B.A., B.E.
EXEC. ENGINEER (RETD.)
ASOKA NAGAR, ELURU

కె. మురళీధర్ I. A. S.
కమీషనరు

ఎండోమెంట్సు డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
హైదరాబాదు

# సమర్పణ

## (తృతీయ ముద్రణము)

భారతీయుల లక్ష్యము – ప్రకృతిని జయించి అంతిమ కాలములో పరమేశ్వర సన్నిధిని జేరుట. ఈ లక్ష్యసిద్ధి తేలికగా లభించేది కాదు. వంద సంవత్సరాల జీవిత కాలంలో త్రిగుణాత్మక ప్రకృతియందు లీనమైనవాడు "పరమేశ్వర సన్నిధిని జేరుట" అను లక్ష్యమును సిద్ధింపజేసుకొనలేడు. ఈ ప్రమాదమును దాటుటకు యోగశాస్త్రవేత్తలు —

"1. సమానులతో మైత్రి 2. తక్కువవారియందు కరుణ 3. అధికులను చూచి సంతోషము 4. దుర్మార్గులయందు ఉపేక్షాభావము".

(ప.యో.సూ. 1-33)

— అను నాలుగు ప్రవర్తనామార్గముల (Code of Conduct)ను చూపిరి. (దుష్ట శిక్షణ - శిష్ట రక్షణ, రాజ ధర్మము) ఈ మార్గములలో దృఢ చిత్తులై ప్రవేశించినవారు ప్రకృతిని జయించగలరు. ఈ జయము సిద్ధించ వలెనన్న పరమేశ్వరానుగ్రహము చాల ముఖ్యమైనది.

పరమేశ్వరానుగ్రహమును సిద్ధింప జేసుకొనుటకు చాల విధానములు గలవు. వాటిలో ముఖ్యమైనది - సులభమైనది అర్చనా విధానము.

అర్చనావిధానము ఈ "సర్వదేవతా పూజా విధానము" అను పుస్తకములో స్వబోధినివలె సులభము చేయబడినది.

బుద్ధిమంతులు ఈ పుస్తకమును సద్వినియోగములోనికి తేగలరని ఆశిస్తున్నాము. వీరు పుస్తక పరిశీలనలో కనుపించిన లోటుబాట్లను మాకు తెలిపిన నాలుగవ ముద్రణలో సరిచేయగలము.

ది. 26-5-1983

(సం) కె. మురళీధర్

( ద్వితీయ ముద్రణములోని సందేశాదులు )

Sharada Mukhopadhyaya
GOVERNOR
ANDHRA PRADESH

RAJ BHAVAN,
Hyderabad-500 041.
*24th June 1978*

# Message

I am happy to learn that the Endowments Department, Andhra Pradesh is taking steps to streamline the *"Pooja Vidhanam"* to evolve a common method of worship to the devotees. I am glad that Department is planning to hold training classes in this regard for all those interested.

I send my good wishes for the success of this venture.

Sd/- SHARDA MUKERJEE

డా॥ యం. చెన్నారెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

హైదరాబాదు
తేది. 19-5-1978

సర్వదేవతా పూజా విధానమను పుస్తకము నా దృష్టికి వచ్చింది. ఈ చిన్న పుస్తకము సర్వజనామోదకరముగా, మహిళలకు ఈనాటి విద్యార్థులకు గూడ ఉపయోగపడు విధంగా ప్రచురింపబడింది. నవీన నాగరికత విస్తరిల్లుతున్న ఈ రోజులలో ఆధ్యాత్మిక సాధన సంపత్తికి యోగ్యతమమగు పూజా విధానము బహుళ ప్రచారములోకి రావలసిన అవసరం ఎంతైనా వుంది.

ఈ పుస్తకమును ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖవారు శ్రద్ధవహించి ముద్రించినందుకు వారికి నా శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను. అంతేగాక, ఈ పూజా విధానమునకై సర్వజనోపయుక్తముగా శిక్షణా తరగతులను గూడా దేవాదాయ శాఖవారు నిర్వహించనున్నట్లు తెలిసింది. అందుకు నేనెంతో సంతోషిస్తున్నాను.

(Sd) మ. చెన్నారెడ్డి

GOVERNMENT OF ANDHRA PRADESH

Veeramachaneni Venkatanarayana
Minister for Planning & Endowments

HYDERABAD
D/ 12-7-1978

"సర్వదేవతా పూజా విధానము" అను గ్రంథమును చదివి నేనెంతో సంతసించాను. అందులో ఈ పుస్తకము ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖవారు ముద్రించుట ముదావహము.

ఆధునిక నాగరికత అను నెపంతో ఈ రోజుల్లో జరుగుతున్న ఎన్నో అవాంతరములనుండి మనం గట్టెక్కవలెనంటే ఇలాంటి గ్రంథాలు-ఎంతో అవసరమని వేరుగా చెప్పనవసరం లేదనుకుంటాను. ఈ చిన్న గ్రంథం సర్వజనామోదయోగ్యంగా, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు గూడ ఉపయోగపడు విధంగా ముద్రించిన దేవాదాయ ధర్మాదాయ శాఖవారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ చిన్న పుస్తకము స్వబోధినివలె నుండుట మరొక విశేషం. ఇలాంటి గ్రంథాలను ఈ శాఖవారు ముందు కూడ ప్రచురిస్తారని భావిస్తూ; ఈ ప్రయత్నంలో వీరికి పూర్తి విజయం చేకూరాలని ఆశిస్తున్నాను.

(Sd.) వీ. వెంకటనారాయణ

(వీరమాచనేని వెంకటనారాయణ)

శ్రీ విద్యాశంకర ప్రసన్నః

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య

శ్రీ విద్యారణ్య

శ్రీ శృంగగిరి శ్రీశ్రీ విరూపాక్ష

జగద్గురు శ్రీ మదభినవోద్దండ నరసింహ భారతీ స్వాములవారి

# సందేశము

సర్వదేవతా పూజా విధాన పుస్తక ప్రకటన మరియు అర్చకులకు ఇవ్వదలచిన వృత్తి శిక్షణము గురించి మాకు తెలిసి చాలా సంతోషమైనది. ఈ మహాకార్యమునకు శ్రీ శ్రీ విద్యాశంకర శ్రీ విద్యారణ్య శ్రీ విరూపాక్ష స్వాములవారు ఎల్లప్పుడూ తోడ్పడి మార్గదర్శకులుగా యుండగలరని మా శుభాశీర్వాదములు.

నెంబరు—108

నివాసము—హైదరాబాదు

తిథి-జ్యేష్ఠ శుద్ధ పంచమి

ఇతి నారాయణ స్మరణమ్

ఓమ్

# సమర్పణ

ఆరాధకులు లేక పూజచేయువారు చేసెడియత్నము ఆరాధన యనబడును. ఆరాధన చేయు వ్యక్తి ఒక మూర్తియందు దైవత్వమును కల్పించి పూజించుటయే విగ్రహారాధన. ఇచ్చట ఆరాధకుడు ప్రతిమను పూజించునపుడు తన మనస్సును విగ్రహముపైన నిల్పి అవిచ్ఛిన్న తైలధారవలె లగ్నపరచుటవలన ఏకాగ్రత కలుగును. అనగా నిచ్చట రజస్తమోగుణములంతరించి సత్వగుణము వృద్ధినొంది చిత్తైకాగ్రత కలుగును. ఇట్టి స్థితిలో వాసనాదోషములు, అహంకారము, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములు అను అరిషడ్వర్గములు పూర్తిగానంతరించి ఉపాసకుని మనస్సును అంతర్ముఖముగాజేసి, ఆ మూర్తియందు లయింపజేయును. "యద్భావం తద్భవతి" అనే సూక్తినిబట్టి ఉపాసకుడు దేనిని గురించి ఉపాసించునో తద్రూపమును పొందునని భావము. భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ బోధించినదే మన అనన్యభక్తి అనేది ఒకటే ఈశ్వరుని తెలుసుకొనుటకును, తన్ను దర్శించుట కును, తదుపరి తనలో ఐక్యమగుటకును మార్గము.

ఇష్టదేవతారాధనజేయు భక్తుడు బహిర్ముఖమైన మనస్సును అంతర్ముఖముగా జేసి తన ఉపాస్యదేవతపై తన లక్ష్యమును సుస్థిరముగా నిలుపగలుగును. సాలగ్రామశిల, శివలింగము, వీనియందుండు దైవత్వముచేత, ఉపాసకుని మన స్సును ఆకర్షించి శీఘ్రముగా ఏకాగ్రత నొనరించును. ఎట్లనగా సూర్యుడు, చంద్రుడు, అగ్ని, జలము, పుణ్యతీర్థములు, ఉపాసకునకు చిత్తశుద్ధిని కలిగించి, చివరకు చిత్తైకాగ్రతను సమకూర్చును. సాధారణముగా లక్ష్యసాధన కుద్యమించు ఉపాసకులు వారుపాసించు విగ్రహములలో ఇష్టదేవతల నాహ్వానించి అంతర్ముఖులై చిత్తైకాగ్రతనుకలిగి ఆత్మసాక్షాత్కారమును బొందుదురు. దీనికి యుక్తమగు ఉదాహరణ శ్రీ రామకృష్ణ పరమహంసయే. వీరు దక్షిణేశ్వరాలయములో కాళికా దేవిని పూజించి తాదాత్మ్యమును బొందిరి. దీనినిబట్టి విగ్రహారాధన మనస్సును ఆకర్షించి చిత్తైకాగ్రతను గలిగించి బ్రహ్మైక్యాను సంధానమును గావించుటకు

అత్యావశ్యమని ఋజువగుచున్నది. మన పురాణేతిహాసములలో ప్రహ్లాద, నారద, రాధా, రుక్మిణి మొదలగు భక్తాగ్రేసరులు ఐక్యత్వానుభూతిని భక్తియోగముచేతనే పొందిరి.

సాకారోపాసనతో నుపాసించు భక్తుడు భగవంతుని లీలలను, భగవన్నామ సంకీర్తనలతో జరుపుచు సర్వకాల సర్వావస్థలయందు భగవంతుని ధ్యానించుచు, అందులో నిమగ్నుడై యుండుచు ఫలపుష్పాదులతో భగవంతుని పూజించుట, హరి కథాశ్రవణము, భగవద్భక్తుల సేవనలు, మొదలగునవి సాకారోపాసనకు పునాదులు లోకములో పెక్కండ్రు భక్తులు వారివారి ఇష్టానుసారము అర్చనలుజేసి ముక్తిని, బడయుదురు.

ఈ సర్వదేవతా పూజావిధానము వ్యాప్తిచేయు విషయములను గురించి శ్రీ జగద్గురు శంకరాచార్య; శ్రీ కంచికామకోటి పీఠాధిపతులకు శ్రీ శృంగేరీ శారదా పీఠాధిపతులకు, శ్రీమాన్ త్రిదండి శ్రీమన్నారాయణ జీయరువారికి, శ్రీ మధ్వాచార్య మంత్రాలయ పేజావర్ స్వామివార్కి ఇంకను ఇతర పీఠాధిపతులకు విన్నవించు కొనడమైనది.

పెద్దల ఆదేశానుసారము ఎండోమెంట్సు డిపార్టుమెంట్ ఆగమ శాస్త్ర పండితులైన శ్రీ డి. భాస్కరమూర్తిగారిచే కూర్పుచేయబడిన అర్చనావిధానమును భక్తులెల్లరకు ఈ చిన్నపుస్తక రూపముగా అందేస్తున్నాము.

కె. పురుషోత్తం
కమీషనరు

ఎండోమెంట్సు డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
హైదరాబాద్

ది. 8 4 1978

శ్రీ ర స్తు

# జగద్గురు శంకరాచార్య కంచి కామకోటి పీఠాధిపతుల సందేశము.

## (ది. 7-4-1975 న "తిరుత్తని" మకామునుండి)

ఈ ప్రపంచములో నానావిధముల ప్రాణివర్గములు యున్నవి. ఈ వర్గములను నాలుగు రూపములుగా విభజించిరి.

1. చమటనుండి వస్తున్న దోమలు మొదలగునవి స్వేదజములు అని చెప్పబడినవి. 2, అండములనుండి వచ్చుచున్న కోళ్ళు మొదలగువానికి అండజములు అని పేరు. 3. భూమిని ఛేదించివచ్చు చెట్లు మొదలయిన వానికి ఉద్భిజములు అని పేరు. 4. గర్భము నుండి ఆవు, కుక్క మొదలుకొని మనుష్యులవరకు జరాయుజములని పేరు.

ఈ జరాయుజ ప్రాణులలో మనుష్య జన్మ ఉత్తమ జన్మ. మిగతామూడు రకముల ప్రాణులకంటె జరాయుజ ప్రాణులకు అన్నివిధములయిన శక్తులు గలవు. మనుష్యులు మినహా మిగతా జరాయుజ ప్రాణులకు "మాట్లాడే శక్తి-మంచిచెడ్డలు ఆలోచించేశక్తి" అను రెండుశక్తులుమాత్రమే లేవు. మనుష్యులకు మాత్రమే, ఆలోచించుశక్తి మాట్లాడు శక్తి విశేషముగా కలవు. మనుష్యులకు మాట్లాడే శక్తిని ఇచ్చినందువలన ప్రయోజనము "హృదయములోని విషయము బయటకు చెప్పుటకొరకు" అని, చెప్పవలెను.

అన్ని ప్రాణులకంటె ఎక్కువ సుఖము పొందుట కొరకు "మంచి-చెడు" ఆలోచించగల శక్తి భగవంతుడు మనుష్యులకు ప్రసాదించెను. అందువలన మనుష్యులకు కేవలము బాహ్యమయిన నౌకరి-వర్తకము మొదలగునవి చేసి తద్వారా పొందుచున్న సుఖముకంటె, ఇంకా విశేషముగా,ఆధ్యాత్మికమయిన మానసికమయిన, పరిపూర్ణమయిన శాంతిని పొందుటే జీవితమునకు లక్ష్యము.

ఈ మానవ జీవితమున, పరిపూర్ణమయిన శాంతిని పొందుటకే ఈశ్వర పూజ-ధ్యానము పారాయణము, మొదలగునవి ఏర్పాటు చేయడమైనవి. ఈ పూజా విధానము "1. స్వార్ధపూజ 2. పరార్ధపూజ" అని రెండు విధములు.

1. స్వార్థ పూజ:- తన యొక్క ఆత్మ క్షేమము కొరకు చేయు పూజకు "స్వార్థపూజ" అని పేరు. ఈ పూజ తిరిగి "1. బాహ్యపూజ 2. మానసికపూజ" అని రెండు విధములు. బాహ్యపూజ అనగా, ఒక మూర్తినో పటమునో పెట్టుకొని, షోడశోపచారములు చేయుట. మానసిక పూజ యనగా, మూర్తిని ధ్యానించుకొని షోడశోపచారములు మానసికముగా అర్పించుట. ఈ రెండు పూజలను ప్రతిమనిషి, తన ఇంటిలోనో, నదీతీర్థములలోనో, ఆశ్రమములలోనో చేయుట ఒక విధి,

2. పరార్థపూజ:- అనగా, తన ఆత్మోద్ధరణకై స్వార్థ పూజను ఇంట్లో చేసుకొని, "గ్రామ నగర-దేశ" క్షేమముకొరకు, సంకల్పించి, ప్రత్యక్షవస్తువులతోసహా బాహ్యపూజను నిర్వర్తించుట.

అందువలన ప్రతిమానవుడు, తనయోగక్షేమముకొరకు, బాహ్యపూజ లేదా మానసిక పూజను తప్పనిసరిగా చేయవలెను,

ప్రతిమానవుడు అటు ఇంట్లో స్వార్థపూజ చేసుకొనిన తర్వాత "గ్రామ-నగర-దేశ" క్షేమము కొరకు, గుడిలో చేయు పూజకు కావలసిన సహకారము చేయించి, దర్శనమును చేసుకొని ఈశ్వరప్రసాదాన్ని పరిపూర్తిగా పొందవలెను.

హైద్రాబాదులో శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానములో స్వార్థ పూజా విధానము ప్రజలకు నేర్పబోవుచున్న విషయము విని మేము చాలా సంతోష పడుచున్నాము. మన హిందూధర్మము ప్రకారము, శివరాత్రి, శ్రీరామనవమి, గోకులాష్టమి, వినాయకచవితి, దసరా, సంక్రాంతి, సరస్వతీపూజ మొదలగు విశేష పూజ కార్యక్రమములు కూడ వస్తవి.

ఒకే పరమాత్మ స్వరూపము, సగుణ - సాకార అవతార స్వరూపముతో వచ్చి అనుగ్రహించును. ఈ సగుణ, సాకార, అవతార స్వరూపములు అనేకములుగా వున్నప్పటికిన్నీ, దానికి పేర్లు, ఆకృతులు, ఆ దేవతార్చన వలన వచ్చే ఫలములు అనేకములుగా వున్నప్పటికిన్నీ కూడా; దేవతామూర్తి, చిన్నదియా? పెద్దదియా? పూజాపద్ధతి చిన్నదియా? పెద్దదియా? ఫలప్రాప్తి చిన్నదియా? పెద్దదియా? అనువిధమున ఎటువంటి భేదమును వుండకూడదు. అన్ని పూజలు, అన్ని దేవతా స్వరూపములు, అన్ని ఫలములుకూడా, నిర్గుణమయిన నిరాకారమయిన, సర్వాంత, ర్యామియైన, సర్వకారణమయిన, ఒక పరమాత్మ తత్త్వమును తెలుసుకొని ఆత్మ శాంతిని పొందుటకు, సగుణ-సాకార, అవతార స్వరూపములు. పూజాది సాధ్యముగా చెప్పబడినవి. అందుచే, సాధనము వలన "సాధ్యము" అయిన, పరమాత్మలో అనేకత్వము వుండదు.

అందువలన, ఇక్కడ నడుపబడుచున్న ఈ శిక్షణలో కూడా, "సర్వ దేవతారాధన" ప్రక్రియ, నేర్పబడబోవుచున్నది.

ప్రతిమానవుడు, షోడశోపచార పూజావిధానములచేతనో పంచోపచార పూజా విధానముల చేతనో తన ఆత్మ క్షేమముకొరకు పూజించిన తరువాతనే, ఆహారము మొదలగు లౌకిక కృత్యములను ప్రారంభము చేయవలెను.

శ్రీ ర స్తు

# పరిచయము

అభీష్ట దేవతాపూజను సర్వజనులు తమంత తాముగా చేసుకొనుటకు వీలుగాను, శాస్త్రీయముగాను, "జ్ఞాత్వాకర్మాణి కుర్వీత" (తెలుసుకొని కర్మలను చేయవలెను) అను విధానమునకు అనుగుణముగాను యుండవలెనని - ఇది విస్తరించి గాక క్లుప్తముగా యుండవలెనని యూహించి మొదట "సార్వజనీన సర్వదేవతా పూజా విధానము" అను పుస్తకము ప్రచురించబడినది. భక్తులు విరివిగా ఈ పుస్తకమును ప్రేమించుటచే తిరిగి ద్వితీయ * ముద్రణము చేయుట అవసర మవుచున్నది.

ఈ విషయ మిట్లుండగా, పూజా విధానమునందు పురుషసూక్తమును కూడ చేర్చవలెనని చాలమంది అభిప్రాయమును వెలిబుచ్చినందువలన, ఈ పుస్తకములో పురుషసూక్తమును అవసరమైన కొన్ని మంత్రములను జేర్చి "సార్వజనీన సర్వ దేవతా పూజా విధానము" ను, కొద్ది అవసరమైన సవరణలతో యథా తథముగా ఇందుచేర్చితిమి.

## రచనా ప్రణాళిక

పురుషసూక్తమునందున్న సృష్టి విధానమంతయు దేవతల మానస యజ్ఞఫలితమని "దేవా యజ్ఞమ తన్వత" అను పురుషసూక్త వాక్యము వద్ద శ్రీ విద్యారణ్యులు వారు భాష్యమును వ్రాసిరి. మానస యజ్ఞ విధానము వేదమునందు (తై. ఆ. 10-78 మరియు 80) విస్తరించి చెప్పబడినది.

"సర్వదేవతా పూజావిధానము" అను నపుడు దేవతల కందరకు, ఒకేవిధమైన పూజా విధానము ఎట్లు సాధ్యమవును? అను ప్రశ్నకు జవాబును చాలామంది తెలుసు కొన గోరుచుండిరి. ఆవిషయమిచ్చట సూత్రప్రాయముగా వివరించబడుచున్నది.

పురుషసూక్తమునందలి రెండవమంత్రమునందు "పురుష ఏవేదగ్ం సర్వమ్" (= ఈ కనుపించుచున్న ప్రపంచమంతయు పురుషునిచేత వ్యాపించబడియున్నది.) అని చెప్పబడినది, ఈ ప్రమాణము ఆధారముగానే ప్రహ్లాదుడు స్తంభములో పర మాత్మను ( శ్రీ నరసింహ స్వామిని,) ధ్యానించి కృతార్థుడయ్యెను.

"1983" ఫిబ్రివరిలో ప్రింటింగు అయ్యే ఈ పుస్తకము త్రు ముద్రణము,

"ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదా హృతః"
(భగవద్గీత 15-17)

వివరణ : 1. సర్వశరీరములు స్వరూపముగా గల క్షరుడు. 2. కూటస్థుడు అని. లోకములకు సంబంధించిన పురుషులిద్దరు గలరు. ఈ ఇద్దరికంటె అన్యుడు ఉత్కృష్టుడు అయిన పురుషుడొకడు గలడు. అతడే "పరమాత్మ"యని ఉదహరింప బడుచున్నాడు; ఈ పరమాత్మయే మూడు లోకములందు ప్రవేశించి భరించు చున్నాడు; నాశరహిత మయిన ఈశ్వరుడు ; వేదములందు-లోకములందు ప్రసిద్ధ డయిన పరమాత్మ; అని చెప్పబడుచున్నాడు.

—అను విధమున, పురుషుడు,పురుషోత్తముడు=పరమాత్మ.

ఈ పరమాత్మ "త్వం యజ్ఞ స్త్వం వషట్కారః ... భూర్భువ స్సువరోమ్" (ఈ మంత్రము, ఈ పుస్తకము 13-45 వ పేజీలలో పూర్తిగా అర్థసహితముగా యున్నది; చూడుడు.) అను విధమున చెప్పబడుచున్నాడు. ఇంకను —

"త్వం స్త్రీ త్వం పుమానసి త్వం కుమార ఉతవా కుమారీ ।
త్వం జీర్ణో దణ్డేన వఞ్చసి త్వం జాతో భవసి విశ్వతోముఖః"॥
(శ్వేతాశ్వతరోపనిషత్ 4-3)

వివరణ : నీవే స్త్రీవి; పురుషుడవు; కుమారుడవు; కుమారివి; వృద్ధుడవు; శిక్షించువాడవు; పుట్టినవాడవు; సర్వతోముఖుడవై యున్నవాడవు.

—ఇత్యాదిగాయున్న శ్రుతి ప్రమాణములచే, సర్వగతుడయిన పరమాత్మను ఉద్దేశించి "సర్వదేవతా పూజా విధానము" కూర్పుచేయబడినది.

ఫల శ్రుతి: చతుర్విధ పురుషార్థములయిన ధర్మార్థ కామ మోక్షములు ప్రతి దైవ కార్యమునకు ఫలసిద్ధిగా చెప్పబడినవి. కాని ఇచ్చట విశేషముగా పర మాత్మను ఉద్దేశించుట వలన ఈ క్రింది మంత్రసిద్ధి కలుగగలదు.

"స దేవః స నో బుద్ధ్యా శుభయా సంయునక్తు"
(శ్వేతాశ్వతరోపనిషత్ 4-1)

వివరణ : సదేవః — ఆ పరమాత్మ, మాకు శుభప్రదమైన బుద్ధిని అనుగ్రహించుగాక !

— ఈ విధముగా "సర్వదేవతా పూజా విధాన ప్రకాశిక" తయారు చేయబడినది. అభీష్ట దేవతోద్దేశమున, పూజ చేయువారలు "శ్రీరామచంద్రాయనమః" ఇత్యాది స్వాభీష్టనామ మంత్రములను జోడించవలసినదిగా సూచించడమైనది.

ఇంతటితో సంతృప్తిపడక, శ్రీ సూక్తముతో కూడిన పూజా విధానము గల పుస్తకమును భక్తులకు త్వరలో అందజేయుటకు ప్రయత్నము జరుగుచున్నది.

పురుషసూక్తముతో కాని, శ్రీ సూక్తముతో కాని దేనితో పూజ చేసినను ఇవన్నియు ఒకేమార్గమునకు దారితీయును గనుక పూజాఫలములో భేదమేమియూ ఉండదు.

ఈ సర్వదేవతా పూజా విధానము నందు గల "24" ఉపచారములు, మొత్తము పూజా విధానమునకు ఉపయోగించినను, విడిగా ప్రతి ఉపచారము పరమేశ్వరార్పణచే స్వతంత్రముగా మహా ఫలముల నివ్వగలిగినది. ఈ విషయము లను సవిమర్శగా గ్రహించిన వారు, ఉపచారములను మొత్తముగాను, విడిగాను, అమితశ్రద్ధాసక్తులతో పరమేశ్వరునకు అర్పణచేసి తరించగలరనే యుద్దేశ్యముతో "పూజా ద్రవ్యములు" అను గ్రంథమును కూడా ప్రచురించవలెననిన్నీ—

ఆ యా ఆగమశాస్త్ర సంప్రదాయముల ననుసరించి చేయువారుగాక- మిగి లిన వారు అనగా, ఈ ప్రకాశికను ఆమోదించి చేయువారి ఉపయోగమునిమిత్తము దేవాలయ పూజా విధానమునందు, ఈ సర్వ దేవతా పూజా విధాన గ్రంథమునకు చేర్చవలసిన కొద్ది ప్రక్రియను విడిగా ప్రచురించవలెనిన్నీ—

ప్రయత్నించుచున్నాము.

సహృదయులు మా ప్రయత్నములు సఫలమవుటకు తగు సూచనలు చేసెద రని— ప్రస్తుత ఈ గ్రంథ ప్రకాశిక దిగ్విజయమవుటకు అవసరమైన సవరణలు (చేర్పులు - మార్పులు) సూచించెదరని కోరుచున్నాము. వీటినన్నిటిని తృతీయ ముద్రణలో * గ్రహించెదము.

ఇట్లు బుధజన విధేయుడు

ఎండోమెంట్సు డిపార్టుమెంటు ఆం. ప్ర. — దోనేపూడి భాస్కరమూర్తి

హైదరాబాద్—500 001. — ఆగమశాస్త్ర పండిట్

* ఈ ముద్రణకు సూచనలు రాలేదు. ఇకముందు వచ్చే సూచనలు చతుర్థ ముద్రణలో గ్రహించవలసి యుండును.

శ్రీరస్తు

# సర్వదేవతా పూజా విధానము

శ్రీ మహా గణాధిపతయేనమః

శ్రీ గురుభ్యోనమః

హరిః ఓమ్

## అంతర్యాగము

1. ఆత్మా త్వం గిరిజామతిః పరిజనాః ప్రాణా శ్శరీరం గృహం
పూజా తే విషయోపభోగరచనా నిద్రా సమాధిస్థితిః
సంచారః పదయోః ప్రదక్షిణవిధిః స్తోత్రాణి సర్వాగిరో
యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనమ్ ॥

2. త్రైలోక్య చైతన్య మయాదిదేవ శ్రీనాథ విష్ణో భవదాజ్ఞయైవ
ప్రాతస్సముత్థాయ తవప్రియార్థం సంసారయాత్రా మనువర్తయిష్యే
జానామి ధర్మం నచ మే ప్రవృత్తిఃజానా మ్యధర్మం నచ మేనివృత్తిః
కేనాపి దేవేన హృది స్థితేన యధానియుక్తోస్మి తథా కరోమి ॥

## ఆచమనము

1. కేశవాయ స్వాహా
2. నారాయణాయ స్వాహా
3. మాధవాయ స్వాహా
4. గోవిన్దాయ నమః
5. విష్ణవే నమః
6. మధుసూదనాయ నమః
7. త్రివిక్రమాయ నమః
8. వామనాయ నమః

శ్రీధరాయ నమః
10. హృషీకేశాయ నమః
11. పద్మనాభాయ నమః
12. దామోదరాయ నమః
13. సఙ్కర్షణాయ నమః
14. వాసుదేవాయ నమః
15. ప్రద్యుమ్నాయ నమః
16. అనిరుద్ధాయ నమః
17. పురుషోత్తమాయ నమః
18. అధోక్షజాయ నమః
19. నారసింహాయ నమః
20. అచ్యుతాయ నమః
21. జనార్దనాయ నమః
22. ఉపేంద్రాయ నమః
23. హరయే నమః
24. శ్రీకృష్ణాయ నమః

(దీపమును స్వామి సన్నిధిని వెలిగించవలెను. పై విధముగా తిరిగి ఆచమనముసు చేయవలెను.)

ఘ ం టా నా ద ము

"ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్ ।
కుర్యాద్ఘంటారవం తత్ర దేవతాహ్వానలాంఛనమ్॥

భూ తో చ్చా ట న ము

"అపక్రామత భూతాద్యా స్సర్వేతే భూమి భారకాః ।
సర్వేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః । ఏతే భూమిభారకాః ।

ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

## ప్రాణాయామము

''అంగుళ్యగ్రైర్నాసికాగ్రం సంపీడ్యం పాపనాశనమ్।
ప్రాణాయామ మిదం ప్రోక్త మృషిభిః పరికల్పితమ్॥
ఓమ్ భూః। ఓమ్ భువః। ఓగ్ం సువః। ఓమ్‌మహః। ఓమ్‌జనః
ఓమ్‌తపః। ఓగ్ంసత్యం।ఓమ్‌తత్సవితుర్వరేణ్యంభర్గోదేవస్యధీమహి।
ధియోయోనః ప్రచోదయాత్। ఓమాపోజ్యోతీరసోమృతం
బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

## సంకల్పము

"మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వన్తరే కలియుగే ప్రథమ పాదే జమ్బూద్వీపే భరతవర్షే భరతఖణ్డే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ............ప్రదేశే స్వ (వసతి) గృహే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్రిమానేన కాళయుక్తినామ సంవత్సరే ఉత్తరాయణే వసంత ఋతౌ చైత్రమాసే శుక్లపక్షే ప్రతిపత్తిథౌ స్థిరవాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ ............ ........................ .. గోత్రః ........................ .... నామధేయః ధర్మపత్నీ సమేతోహం శ్రీమతః ................................ గోత్రస్య ................................ ....నామధేయస్య దర్మపత్నీ సమేతస్య ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం షోడశోపచార పూజాం కరిష్యే"

## కలశారాధన

తదంగ కలశారాధనం కరిష్యే.

**కలశం గంధపుష్పాక్షతై రభ్యర్చ్య**

"కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః।
మూలే త్రత స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాస్స్మృతాః।
కుక్షౌతు సాగరా స్సర్వే సప్త ద్వీపా వసుంధరా।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదోహ్యధర్వణః।
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః॥

ఆ కలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే।

ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే॥

ఆపోవా ఇదగ్ంసర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ

ఆపోఽన్నమాపోఽమృతమాప స్సమ్రాడాపో విరాడాప స్స్వరా

డాప శ్ఛందాగ్ంస్యాపో జ్యోతీగ్ం ష్యాపో యజూగ్ం ష్యాపస్సత్య

మాప స్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువ రాప ఓమ్॥

గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి।
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥
—కలశోదకేన దేవమాత్మానం పూజా ద్రవ్యాణిచ సంప్రోక్ష్య.

ధ్యానమ్.... ... ... ... ... .... .... .... .... .... .... .... .... ... ... ... ....

(1) ఆవాహనం

ఆత్మపూజాంకృత్వా రేచకేన పుష్పాంజలౌ దేవమావాహ్య

ఓమ్ సహస్ర శీర్షా పురుషః।

సహస్రాక్ష స్సహస్రపాత్ ।

స భూమిం విశ్వతో వృత్వా।

అత్య తిష్ఠ ద్దశాఙ్గులం ॥

"స్వాత్మసంస్థ మజం శుద్ధం త్వా మద్య పరమేశ్వర।
అరణ్యామివ హవ్యాశం మూర్త్యా వావాహయామ్యహమ్॥
—ఇతి పుష్పాంజలిం ప్రతిమాయాం నిక్షిపేత్"

ప్రాణప్రతిష్ఠ

"ఆం హ్రీం క్రోం" శ్రీ దేవతాయాః ప్రాణా ఇహప్రాణాః
జీవఇహస్థితః సర్వేంద్రియాణి వాఙ్మనశ్చక్షు శ్రోత్రజిహ్వాఘ్రాణ
ప్రాణాః ఇహైవాగత్యసుఖంచిరంతిష్ఠంతుస్వాహా॥

(2) ఆసనమ్

ఓమ్, పురుష ఏవేదగ్ం సర్వమ్।
యద్భూతం యచ్చ భవ్యమ్।
ఉతామృతత్వస్యేశానః।
యదన్నేనాతిరోహతి॥

"సర్వాంతర్యామిణే దేవ సర్వబీజమయం శుభమ్।
స్వాత్మస్థాయ పరంశుద్ధ మాసనం కల్పయామ్యహమ్॥
—శ్రీరామచంద్రాయ నమః ఆసనం సమర్పయామి.

(3) పాద్యమ్

ఓమ్, ఏతావానస్య మహిమా।
అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః।
పాదోఽస్య విశ్వా భూతాని।
త్రిపాదస్యామృతం దివి॥

యద్భక్తి లేశ సంపర్కాత్ పరమానంద సంభవః।
తస్మై తే చరణాబ్జాయ పాద్యం శుద్ధాయకల్పయే॥
—శ్రీ రామచంద్రాయనమః పాదయోః పాద్యం సమర్పయామి.
—పాద్యానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(4) అర్ఘ్యమ్

ఓమ్, త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః ।

పాదోఽస్యేహాభవాత్పునః ।

తతో విష్వఙ్వ్యక్రామత్ ।

సాశనానశనే అభి ॥

"తాపత్రయహరం దివ్యం పరమానంద లక్షణమ్ ।

తాపత్రయవినిర్ముక్తం తవాఽర్ఘ్యం కల్పయామ్యహమ్॥

— శ్రీ రామచంద్రాయనమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

(5) ఆచమనీయమ్

ఓమ్, తస్మాద్విరాడజాయత ।

విరాజో అధి పూరుషః ।

సజాతో అత్యరిచ్యత ।

పశ్చాద్భూమిమథోపురః॥

'వేదానామపివేదాయ దేవానాం దేవతాత్మనే

ఆచామం కల్పయామీశ, శుద్ధానాం శుద్ధి హేతవే ॥

—శ్రీరామచంద్రాయనమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

(6) పంచామృతం (= మధుపర్కమ్)

ఓమ్, మధు వాతా ఋతాయతే మధు క్షరంతి సిన్ధవః ।

మాధ్వీర్నస్సంత్వోషధీః ।

మధునక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః ।

మధు ద్యౌర స్తునః పితా ।
మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః ।
మాధ్వీ ర్గావో భవంతు నః ॥
సర్వకాలుష్య హీనాయ పరిపూర్ణ సుఖాత్మకమ్।
మధుపర్క మిదం దేవ కల్పయామి ప్రసీద మే ॥
— శ్రీ రామచంద్రాయనమః మధుపర్కం సమర్పయామి.
— మధుపర్కానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(7) స్నానమ్

ఓమ్, యత్పురుషేణ హవిషా ।
దేవా యజ్ఞ మతన్వత ।
వసంతో అస్యా సీ దాజ్యమ్ ।
గ్రీష్మ ఇధ్మ శ్శర ద్ధవిః ॥
"పరమానన్ద బోధాబ్ధి నిమగ్న నిజమూర్తయే ।
సాంగోపాంగ మిదం స్నానం కల్పయా మీశ తే పునః ॥
— శ్రీరామచంద్రాయనమః శుద్ధోదకస్నానం సమర్పయామి;
— స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ॥

(8) వస్త్రద్వయమ్

ఓమ్, సప్తాస్యా సన్ప రిధయః।
త్రి స్సప్త సమిధః కృతాః।
దేవా యద్యజ్ఞం తన్వానాః ।
అబధ్నన్ పురుషం పశుం ॥

1. మాయాచిత్రపటాచ్ఛన్న నిజ గుహ్యోరు తేజసే ।
నిరావరణ విజ్ఞాన వస్త్రం తే కల్పయా మ్యహమ్ ॥

2. య మాశ్రిత్య మహామాయా జగత్సమ్మోహినీ సదా ।
తస్మై తే పరమేశాయ కల్పయా మ్యుత్తరీయకమ్ ॥
— శ్రీ రామచంద్రాయనమః వస్త్రయుగ్మం సమర్పయామి॥
— వస్త్రధారణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥

(9) య జ్ఞో ప వీ త మ్

ఓమ్, తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్

పురుషం జాత మగ్రతః

తేన దేవా అయజంత ।

సాధ్యా ఋషయశ్చ యే ॥

"యస్య శక్తిత్రయే ణేదం సంప్రోత మఖిలం జగత్ ।
యజ్ఞ సూత్రాయ తస్మైతే యజ్ఞసూత్రం ప్రకల్పయే ॥
— శ్రీ రామచంద్రాయనమః యజ్ఞోపవీతం సమర్పయామి.
— యజ్ఞోపవీత ధారణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(10) గ ం ధ మ్

ఓమ్, తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః ।

సంభృతం పృషదాజ్యమ్ ।

పశూగ్ం స్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్ ।
ఆరణ్యా న్గ్రామ్యాశ్చ యే ॥

"పరమానన్ద సౌరభ్య పరిపూర్ణ దిగంతరం ।
గృహాణ పరమం గన్ధం కృపయా పరమేశ్వర ॥
— శ్రీరామ చంద్రాయనమః గంధం సమర్పయామి.

(11) అ లం క ర ణ మ్

ఓమ్, తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః।
ఋచ స్సామాని జజ్ఞిరే ॥
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ ।
యజు స్తస్మా దజాయత ॥

"స్వభావ సుందరాంగాయ నానాశక్త్యాశ్రయాయతే ।
భూషణాని విచిత్రాణి కల్పయా మ్యమరార్చిత ॥

— శ్రీ రామచంద్రాయనమః అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి.

(12) పు ష్ప మ్

ఓమ్, తస్మా దశ్వా అజాయంత ।
యే కేచో భయా దతః ।
గావోహ జజ్ఞిరే తస్మాత్ ।
తస్మా జ్జాతా అజావయః ॥

"తురీయ వన సంభూతం నానాగుణ మనోహరమ్ ।
ఆనంద సౌరభం పుష్పం గృహ్యతా మిద ముత్తమమ్॥

— శ్రీ రామచంద్రాయనమః పుష్పం సమర్పయామి.

— అష్టోత్తర శతనామపూజాం, సహస్రనామ పూజాం వా కుర్యాత్.

(13) ధూపమ్

ఓమ్, యత్పురుషం వ్యదధుః ।
కతిధావ్య కల్పయన్ ।
ముఖం కిమస్య కౌ బాహూ ।
కావూరూ పాదా వుచ్యేతే ॥
"వనస్పతి రసోపేతో గంధాఢ్యో గంధ ఉత్తమః ।
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం పరిగృహ్యతామ్॥
— శ్రీరామచంద్రాయనమః ధూపమాఘ్రాపయామి.

(14) దీపమ్

ఓమ్, బ్రాహ్మణో స్య ముఖ మాసీత్ ।
బాహూ రాజన్యః కృతః ।
ఊరూ తదస్య యద్వైశ్యః ।
పద్భ్యాగ్ం శూద్రో అజాయత ॥
"సుప్రకాశో మహాదీపః సర్వత స్తిమిరాపహః ।
సబాహ్యాభ్యన్తరజ్యోతిః దీపోఽయం పరిగృహ్యతామ్ ॥
— శ్రీ రామచంద్రాయనమః దీపం దర్శయామి
— ధూపదీపానన్తరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ॥

(15) నైవేద్యమ్

ఓమ్, భూర్భువస్సువః । తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య
ధీమహి। ధియో యోనః ప్రచోదయాత్॥ ఇతిప్రోక్ష్య ।

ఓమ్, సత్యం త్వర్తేన పరిషించామి - ఇతి పరిషిచ్య
ఓమ్, ఋతం త్వా సత్యేన పరిషించామి - (ఇతి రాత్రౌ)
ఓమ్, అమృతమస్తు
అమృతోపస్తరణ మసి ॥

ఓమ్, చంద్రమా మనసో జాతః ।
చక్షో స్సూర్యో అజాయత ।
ముఖా దింద్ర శ్చా గ్నిశ్చ ।
ప్రాణా ద్వాయు రజాయత ॥
"అన్నం చతుర్విధం స్వాదు రసైః షడ్భిః సమన్వితమ్ ।
భక్ష్యభోజ్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతామ్ ॥
—శ్రీ రామచంద్రాయనమః మహా (అవసర) నైవేద్యం సమర్పయామి.

ఓమ్ ప్రాణాయస్వాహా
ఓమ్ అపానాయస్వాహా
ఓమ్ వ్యానాయస్వాహా
ఓమ్ ఉదానాయస్వాహా
ఓమ్ సమానాయస్వాహా
— మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

ఓమ్ అమృతాపిధానమసి

- ఉత్తరాపోశనం సమర్పయామి.
- హస్తౌ ప్రక్షాళయామి-పాదౌ ప్రక్షాళయామి.
**—శుద్ధ ఆచమనీయం సమర్పయామి.**

(16) తాంబూలమ్

ఓమ్ నాభ్యా ఆసీదంతరిక్షమ్ ।
శీర్ష్ణోద్యౌ స్సమవర్తత ।
పద్భ్యాం భూమి ర్దిశశ్శ్రోత్రాత్ ।
తథాలోకాగ్ం అకల్పయన్ ॥

"పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతమ్ ।
ముక్తాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥

—శ్రీ రామచంద్రాయనమః తాంబూలం సమర్పయామి.

(17) నీరాజనమ్

ఓమ్ వేదాహమేతం పురుషం మహాన్తమ్
ఆదిత్య వర్ణం తమసస్తు పారే
సర్వాణి రూపాణి విచిత్య ధీరః
నామాని కృత్వాఽభి వదన్యదాస్తే ॥

"చంద్రాదిత్యౌచధరణీ విద్యు దగ్నిస్త థైవచ ।
త్వమేవసర్వజ్యోతీంషి ఆర్తిక్యం ప్రతిగృహ్యతామ్ ॥

ఓమ్ సమ్రాజం చ విరాజం చా భి శ్రీర్యాచనో గృహే ।
లక్ష్మీ రాష్ట్రస్య యాముఖే తయామానసగ్ం సృజామసి॥

— శ్రీరామచంద్రాయనమః నీరాజనం సమర్పయామి.

— నీరాజనానన్తరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(18) మంత్రపుష్పమ్

ఓమ్, ధాతా పురస్తాద్య ముదాజహార ।
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చ తస్రః ।
తమేవం విద్వా నమృత ఇహ భవతి ।
నాన్యః పంథా అయనాయ విద్యతే ॥

"శ్రుతిభిః స్మృతిభిర్దివ్యైః లౌకికైర్వచనైరపి ।
మంత్రితం కుసుమోపేతం మంత్రపుష్పం సమర్పయే ॥

ఓమ్, ఓం తద్బ్రహ్మ। ఓం తద్వాయుః। ఓం తదాత్మా। ఓం తత్సత్యం।
ఓం తత్సర్వం। ఓం తత్పురోర్నమః । అన్తశ్చరతి భూతేషు
గుహాయాం విశ్వమూర్తిషు। త్వం యజ్ఞ స్త్వం వషట్కార
స్త్వ మింద్ర స్త్వగ్ం రుద్ర స్త్వం విష్ణు స్త్వం
బ్రహ్మ త్వం ప్రజాపతిః ।
త్వం త దాప ఆపో జ్యోతీ రసో మృతం బ్రహ్మ
భూ ర్భువ స్సువ రోమ్॥

— శ్రీ రామచంద్రాయనమః మంత్రపుష్పం సమర్పయామి.

(19) ఫలసమర్పణమ్

1. ఇదం ఫలం మయాదేవ స్థాపితం పురత స్తవ ।
తేన మే సఫలావాప్తి ర్భవే జ్జన్మని జన్మని ॥

2. ఫలేన ఫలితం సర్వం త్రైలోక్యం సచరాచరమ్ ।
తస్మాత్ఫల ప్రదానేన సఫలాశ్చ మనోరథాః॥
— శ్రీ రామచంద్రాయనమః ఫలం సమర్పయామి.

(20) పుష్పాంజలి

"నమస్తే పుండరీకాక్ష నమస్తే హ్యమరప్రియ ।
నమస్తే కమలాకాన్త వాసుదేవ నమోస్తుతే ॥
—శ్రీరామచంద్రాయనమః పుష్పాంజలిం సమర్పయామి.

(21) ఆత్మప్రదక్షిణ

"యానికానిచ పాపాని జన్మాంతరకృతానిచ ।
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోఽహం పాపకర్మాహం పాపాత్మాపాపసంభవః ।
త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ॥
అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన ॥
— శ్రీ రామచంద్రాయనమః ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి.

(22) విశేషోపచారములు

1. ఛత్రం సమర్పయామి
2. చామరం వీజయామి
3. నృత్యం దర్శయామి
4. గీతం శ్రావయామి
5. వాద్యం ఘోషయామి
6. సమస్త భక్త్యోపచార రాజోపచార పూజాం సమర్పయామి.

(23) పూజాఫల సమర్పణమ్

1. యస్య స్మృత్యాచ నామోక్త్యా తపఃపూజా క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవన్దే తమచ్యుతమ్॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వర ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥

—అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీరామచంద్రః సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు.

2. ఏ తత్ఫలం తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥

(24) తీర్థ ప్రాశనమ్

"అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణమ్ ।
సమస్త పాపక్షయకరం శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభమ్॥

మను"

"ఓం హరిః ఓం తత్సత్"

శ్రీ ర స్తు

# సర్వ దేవతా పూజా విధానము

మంత్రము : 1. శ్రీ మహా గణాధిపతయేనమః

2. శ్రీ గురుభ్యోనమః

3. హరిః ఓమ్

ఈ పై 1:2 మంత్రములను చెప్పుచూ, శ్రీ మహాగణాధిపతి — గురువులు, తనకు సన్నిహితముగా యున్నట్లు భావించి వారికి నమస్కారములను పెట్టి 3: "హరిః-ఓమ్" అని పరమేశ్వరుని ధ్యానించవలెను.

**అంతర్యాగము :** అంతర్యాగమనగా తనలో మానసికముగా చేయు పూజ. దీనిని తెల్లవారుఝామునే బ్రాహ్మీ ముహూర్తమునందు అనగా సూర్యోదయమునకు గం॥ 1-36 నిమిషములకు (తెల్లవారుఝాము అనగా 4-30 A. M. కు) ముందేలేచి పరిశుద్ధుడై, హృదయమునందు ఇష్టదేవతను నిల్పి బాహ్య పూజచేయు విధమునే మనస్సుచే వస్తు సముదాయమునంతయు సంకల్పించి పూజచేసి, స్వామికి శరణుజొచ్చుట. తరువాత —

ఈ విధానమును ఈ క్రింది విధముగా విజ్ఞానులు భావనచేసి కృతార్థులయ్యెదరు.

1. ఆత్మాత్వం గిరిజామతిః పరిజనాః ప్రాణా శ్శరీరంగృహం
పూజా తే విషయోపభోగరచనా నిద్రా సమాధిస్థితిః ॥
సంచారః పదయోః ప్రదక్షిణవిధిః స్తోత్రాణి సర్వాగిరో
యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనమ్ ॥

(విష్ణో తవారాధనమ్)

తా॥ ఓ మహేశ్వరా ! నీవు ఆత్మవు. బుద్ధి పార్వతి. (లేక మహాలక్ష్మి). ప్రాణములు పరిజనములు. శరీరము గృహము. విషయోప భోగరచనయే నీ పూజ. నిద్ర సమాధిస్థితి. పాదముల సంచారమే ప్రదక్షిణము. సమస్త వచనములు స్తోత్రములు. ఈ విధముగా ఏ విధమయిన కర్మను చేయుచున్నానో అదియంతయు నీకు ఆరాధనము.

(శివుని పూజచేయునపుడు పై విధముగా శ్లోకమును చదువవలెను. శ్రీ విష్ణు పూజ చేయునపుడు చివర "విష్ణో తవారాధనమ్" అని మార్చి చదువవలెను).

2. త్రైలోక్య చైతన్య మయాది దేవ శ్రీనాథవిష్ణో భవదాజ్ఞయైవ ।
ప్రాతస్సముత్థాయ తవప్రియార్థం సంసారయాత్రా మనువర్తయిష్యే ।
జానామిధర్మం నచ మే ప్రవృత్తిః జానామ్యధర్మం నచ మేనివృత్తిః ।
తేనాపి దేవేన హృదిస్థితేన యథానియుక్తోస్మి తథా కరోమి ॥

తా॥ ఓ త్రైలోక్య చైతన్య స్వరూపుడా! ఆదిదేవ! శ్రీనాథా! విష్ణో! నీ ఆజ్ఞతో (శ్రుతిస్మృతు లందుగల విధులు పరమేశ్వరుని ఆజ్ఞలు) నీ ప్రీతికొరకు ప్రాతఃకాలమునందే లేచి సంసారయాత్రను నిర్వర్తించుచున్నాను, నాకు ధర్మము తెలియును. కాని అందు ప్రవృత్తిలేదు. అధర్మము తెలియును. కాని అందు నివృత్తిలేదు (కానీ, నా) హృదయస్థితుడైన దేవుడు ఏ విధముగా నన్ను నియమించునో ఆ విధముగా చేయుచున్నాను.

(శ్రీ విష్ణు పూజాసమయములో పై విధముగా శ్లోకమును చదువవలెను. శివపూజ చేయునపుడు "శ్రీనాథ శంభో" అని గాని, "చండీశశంభో" అని గాని "శ్రీనాథ విష్ణో" అనుచోట జేర్పవలెను.)

ఈ విధముగా మానసికపూజను చేసి, పరమేశ్వరుని ప్రేరణను గైకొనుట కష్టమైనను, అభ్యాసము మీద సులభము కాగలదు. తరువాత బాహ్యపూజను విధిగా చేయవలెను:

బాహ్యపూజకు మనకిచ్చవచ్చిన మూర్తినిగాని, అథవా పటములోనున్న మూర్తినిగాని, ఆరాధ్య దేవతగా నిర్ణయించుకోవలెను.

పూజకు, "రాగి గ్లాసులో నీరు—రాగి ఉద్ధరిణె—రాగి పళ్లెము—ధూప పాత్ర—పుష్పములు—గంధము—ఘంట — అక్షతలు — యథాశక్తిగా పంచామృతము—గోక్షీరము—నైవేద్యమునకు పటికబెల్లము లేక ద్రాక్షగాని, పండ్లుగాని వండిన పదార్థములతో మహానైవేద్యముగాని—దీపారాధన—ధూపము—హారతి కర్పూరము వగైరా ముందుగా సిద్ధము చేసుకొనవలెను.

తూర్పు ముఖముగాగాని, ఉత్తర ముఖముగాగాని, తాను కూర్చొని దైవారాధన చేయవలెను. అనగా మనకు ఎదురు ముఖముగా ఆరాధ్యమూర్తి ఉండవలెను. అనగా దక్షిణ ముఖముగానో లేక పశ్చిమ ముఖముగానో ఆరాధ్యమూర్తులు యుండవచ్చును. (ఇట్లు గృహ దేవతార్చనయందన్వయము.)

నిత్యము వీలుండేవారు శిరస్నానముచేసి పూజ ప్రారంభించవలెను.

అలా వీలులేనివారు కంఠస్నానమైనను చేసి ప్రారంభించవలెను. సంప్రదాయానుసారము "విభూతి-కుంకుమ-గోపీచందనము — తిరునామం — తిలక ధారణము" చేసుకొని పైన చెప్పిన పూజా సామగ్రిని తయారుచేసుకొని పద్మాసనముతో పీటమీద కూర్చొనవలెను.

**ఆచమనము :—** రాగి గ్లాసులోని నీటిని ఉద్ధరిణె సహాయమున ఎడమ చేతితో తీసుకొని, కుడిచేతి అరచేతిలో పోసుకొని—

1. **కేశవాయ స్వాహా :—** కేశవునికొరకు (ఈ ఉదకములను) సమర్పించుచున్నాను. (ఆ కేశవుడు నా పాపములను భస్మముజేయుగాక !)

—అని ఉదకమును లోపలికి స్వీకరించవలెను. తిరిగి పై విధముగా ఉదకమును తీసుకొని—

2. **నారాయణాయ స్వాహా :—**నారాయణునికొరకు (ఈ ఉదకములను) సమర్పించుచున్నాను (ఆ నారాయణుడు నా పాపములను భస్మముజేయుగాక!)

—అని ఉదకమును లోపలికి స్వీకరించవలెను. తిరిగి పై విధముగా ఉదకమును తీసుకొని—

3. మాధవాయ స్వాహా :— మాధవునికొరకు (ఈ ఉదకములను) సమర్పించుచున్నాను. (ఆ మాదవుడు నా పాపములను భస్మము జేయుగాక!)

—అని ఉదకమును లోపలికి స్వీకరించవలెను.

| | | | |
|---|---|---|---|
| 4. | గోవిందాయ నమః | : | గోవిందునకు నమస్కారము |
| 5. | విష్ణవే నమః | . | విష్ణువునకు నమస్కారము |
| 6. | మధుసూదనాయ నమః | | మధుసూదనునకు నమస్కారము |
| 7. | త్రివిక్రమాయ నమః | | త్రివిక్రమునకు నమస్కారము |
| 8. | వామనాయ నమః | | వామనునకు నమస్కారము |
| 9. | శ్రీధరాయ నమః | | శ్రీ ధరునకు నమస్కారము |
| 10. | హృషీకేశాయ నమః | | హృషీకేశునకు నమస్కారము |
| 11. | పద్మనాభాయ నమః | | పద్మనాభునకు నమస్కారము |
| 12. | దామోదరాయ నమః | | దామోదరునకు నమస్కారము |
| 13. | సఙ్కర్షణాయ నమః | | సఙ్కర్షణునకు నమస్కారము |
| 14. | వాసుదేవాయ నమః | | వాసుదేవునకు నమస్కారము |
| 15. | ప్రద్యుమ్నాయ నమః | | ప్రద్యుమ్నునకు నమస్కారము |
| 16. | అనిరుద్ధాయ నమః | | అనిరుద్ధునకు నమస్కారము |
| 17. | పురుషోత్తమాయ నమః | | పురుషోత్తమునకు నమస్కారము |
| 18. | అధోక్షజాయ నమః | : | అధోక్షజునకు నమస్కారము |
| 19. | నారసింహాయ నమః | = | నరసింహునకు నమస్కారము |
| 20, | అచ్యుతాయ నమః | = | అచ్యుతునకు నమస్కారము |
| 21. | జనార్దనాయ నమః | = | జనార్దనునకు నమస్కారము |
| 22. | ఉపేంద్రాయ నమః | = | ఉపేన్ద్రునకు నమస్కారము |
| 23. | హరయే నమః | = | హరికి నమస్కారము |
| 24. | శ్రీకృష్ణాయ నమః | = | శ్రీకృష్ణునకు నమస్కారము |

—దీపమును స్వామి సన్నిధిని వెలిగించవలెను. తిరిగి పై విధముగ ఆచమనమును చేయవలెను.

ఘంటా నాదము :— ఈ క్రింది మంత్రమును ఉచ్చరించుచు ఘంటను వాయించవలెను.

"ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్ ।
కుర్యాద్ఘంటారవం తత్ర దేవతాహ్వాహన లాంఛనమ్ ॥

తా॥ (పూజచేయు స్థలమునకు) దేవతలు వచ్చుట కొరకు, రాక్షసులు వెళ్ళిపోవుట కొరకు దేవతాహ్వాహన లాంఛనముగా ఘంటను వాయించవలెను.

భూతోచ్చాటనము:— ఈ క్రింది మంత్రములను చెప్పి వెనుక వైపుకు అక్షతలను చల్లుకొనవలెను.

"అపక్రామత భూతాద్యా స్సర్వే తే భూమిభారకాః
సర్వేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

తా॥ భూమి భారములయిన సర్వభూతములు తొలగిపోవుగాక ! ఎవరికి విరోధము లేని విధమున దేవతా పూజను ప్రారంభించుచున్నాను.

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః । ఏతే భూమిభారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

తా॥ శరీరమునకు అపయశస్సును తెచ్చు, ఈ కామక్రోధాదులగు చెడ్డగుణములు, నాయందుండి వెళ్ళిపోవునుగాక! చెడ్డ గుణములు తక్కబడునట్లు పరమేశ్వర పూజను నేను మొదలు పెట్టుచున్నాను.

ప్రాణాయామము :— ఈ క్రింది మంత్రమును చెప్పి గాలిని పీల్చి వేళ్ళ చివరలతో నాసికను మూసి తన యిష్టదేవతను ధ్యానించి తిరిగి నెమ్మదిగా, గాలిని విడువవలెను,

"అంగుళ్యగ్రైర్నాసికాగ్రం సంపీడ్యం పాపనాశనమ్ ।
ప్రాణాయామ మిదం ప్రోక్త మృషిభిః పరికల్పితమ్ ॥

తా॥ ప్రాణవాయువును పీల్చి కొంతసేపు "వేళ్ల చివరలతో, ముక్కు చివరను మూసి తిరిగి వదలుట పాపనాశనము", ఋషులచే కల్పించబడిన ప్రాణాయామ మిది యని చెప్పబడినది.

ఓమ్ భూః । ఓమ్ భువః । ఓగ్ం సువః । ఓమ్ మహః । ఓమ్ జనః।

ఓమ్తపః। ఓగ్ంసత్యం। ఓమ్తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి।

ధియోయోనః ప్రచోదయాత్। ఓమాపోజ్యోతీరసోమృతం

బ్రహ్మభూర్భువస్సువరోమ్ ॥

తా॥ భూలోకము-భువర్లోకము - సువర్లోకము - మహర్లోకము - జనోలోకము - తపోలోకము-సత్యలోకము మొదలుగాగల ఏడు లోకములు ఓంకార పదవాచ్యమగు పరబ్రహ్మము. ఏ పరబ్రహ్మ మా యొక్క బుద్ధి వృత్తులను చక్కగా తత్త్వజ్ఞానమునందు ప్రేరేపించునో, అట్టి అంతర్యామియైన ప్రేరకుడగు దేవునియొక్క శ్రేష్ఠమైన తేజస్సును ధ్యానము చేయుచున్నారము. నదీ సముద్రాది గతములగు ఉదకములను, ఆదిత్య చంద్రాగ్న్యాదులయందుగల తేజస్సును, మధురామ్లాది షడ్రసములను, దేవతాహారమగు అమృతమును, భూలోకము – భువర్లోకము సువర్లోకమును, ప్రణవ ప్రతిపాద్యము.

సంకల్పము :— ఈ క్రిందివిధమున సంకల్పమును జెప్పి చివర "కరిష్యే" అనునపుడు "అక్షతలను-ఉదకమును" చేతితో తీసుకొని పళ్ళెములో వదలవలెను.

## మూలము

మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభేశోభనే ముహూర్తే శ్రీమహా విష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వన్తరే కలియుగే ప్రథమపాదే, జమ్బూద్వీపే భారత వర్షే భారతఖణ్డే మేరోర్దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య ............... ప్రదేశే స్వ (వసతి) గృహే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్రమానేన కాళయుక్తినామ సంవత్సరే ఉత్తరాయణే, వసంతఋతౌ, చైత్రమాసే, శుక్లపక్షే ప్రతిపత్తిథౌ స్థిరవాసరే

శుభ యోగే శుభకరణ ఏవంగుణ విశేషణవిశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్.................... గోత్రః ................ నామధేయః ధర్మపత్నీ సమేతోహం శ్రీమతః ................గోత్రస్య నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య ఆయురారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం, శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం షోడశోపచార పూజాం

## తాత్పర్యము

నాచే ఆర్జించబడిన పాపములు నశించుట ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీతియగుటకొరకు శుభ-శోభన ముహూర్తమునందు శ్రీ మహావిష్ణువుని ఆజ్ఞచే ప్రవర్తించుచున్న ప్రస్తుత బ్రహ్మ ఆయుర్దాయము యొక్క రెండవ సగములో శ్వేత వరాహకల్పములో వైవస్వత మన్వంతరములో కలియుగ ప్రథమ పాదములో, జమ్బూద్వీప భరతవర్ష భరత ఖండమున్నందు, మేరువునకు దక్షిణభాగమున, శ్రీ శైలమునకు (ఏ దిక్కుయో ఇక్కడ చెప్పాలి) ప్రదేశమున, స్వ(తన స్వంత యిల్లు కాకపోతే "వసతి గృహే" అని చెప్పాలి) గృహమున, ఇందు నడచుచున్న వ్యావహారిక చాంద్రమానముచేత "కాళయుక్తి" నామసంవత్సరమున, ఉత్తరాయణమున వసంత ఋతువున, చైత్రమాసమున శుక్ల పక్షమున ప్రతిపత్ తిథి యందు శనివారమున (ఇంతవరకు వ్రాయబడిన సంవత్సర-అయన-ఋతు-మాస-పక్ష-తిథి వారముల పేర్లు మారుచున్నపుడెల్లను మారిన విధమున చెప్పవలెను.) శుభనక్షత్ర-శుభయోగ-శుభకరణ-ఈ విధముగ విశేషగుణ విశిష్ట శుభతిథియందు శ్రీమంతుడను గోత్రుడను నామధేయుడను, ధర్మపత్నీ సమేతుడను (అయిన నేను) శ్రీమంతునకు-గోత్రునకు నామధేయునకు, ధర్మపత్నీసమేతునకు (అయిన నాకు) ఆయురారోగ్యైశ్వర్యములు కలుగుట కొరకు శ్రీపరమేశ్వర ప్రీతికొరకుషోడశోపచార పూజలను చేయుచున్నాను.

ఈ సంకల్పమున మార్చవలసిన విషయములు—

(1) ''సంవత్సరే'' అనుచోట,ప్రస్తుతము"కాళయుక్తినామసంవత్సరే" అనియు, పై సంవత్సరము "సిద్ధార్థినామసంవత్సరే" అనియు, ఈ విధమున ప్రతి సంవత్సరము మార్చి చెప్పవలెను.

(2) ''అయనే" అనుచోట ఉత్తరాయణమునందు "ఉత్తరాయణే" అనియు, దక్షిణాయణమునందు "దక్షిణాయణే" అనియు చెప్పవలెను.

(3) ''ఋతౌ'' అనుచోట-సంవత్సరములో 6 ఋతువులు వచ్చును. ఆయా ఋతువులయందు—

1. వసంత ఋతౌ 2. గ్రీష్మ ఋతౌ 3. వర్ష ఋతౌ 4. శరదృతౌ 5. హేమంత ఋతౌ 6. శిశిర ఋతౌ—అని చెప్పవలెను.

(4) ''మాసే" అనుచోట — సంవత్సరమునకు 12 మాసములు వచ్చును. వీటిని క్రమముగా—

1. చైత్రమాసే 2. వైశాఖమాసే 3. జ్యేష్ఠ మాసే
4. ఆషాఢ మాసే 5. శ్రావణ మాసే 6. భాద్రపద మాసే
7. ఆశ్వయుజ మాసే 8. కార్తిక మాసే 9. మార్గశిర మాసే
10. పుష్య మాసే 11. మాఘ మాసే 12. ఫాల్గుణ మాసే.

—అని చెప్పవలెను.

(5) ''పక్షే'' అనుచోట - నెలకు రెండు పక్షములు వచ్చును. ఇవి క్రమముగా—1. శుక్లపక్షే 2. కృష్ణపక్షే అని చెప్పవలెను.

(6) "తిథౌ" అనుచోట - పక్షమునకు 15 తిథులు వచ్చును. ఇవి క్రమముగా — 1. ప్రతిపత్తిథౌ 2. ద్వితీయాయాం 3. తృతీయాయాం 4. చతుర్థ్యాం 5. పంచమ్యాం 6. షష్ఠ్యాం 7. సప్తమ్యాం 8. అష్టమ్యాం 9. నవమ్యాం 10. దశమ్యాం 11. ఏకాదశ్యాం 12. ద్వాదశ్యాం 13. త్రయోదశ్యాం 13. చతుర్దశ్యాం 15. పౌర్ణమాస్యాం (అమావాస్య అయితే "అమాయాం") అని చెప్పవలెను. "ఏష్య" తిథివచ్చినట్లైన సూర్యోదయతిధి "ఏష్యతిథి కలిపి" షష్ఠీప్రయుక్త సప్తమ్యాం అను విధమున చెప్పవలెను. ఈ ఏష్యతిథులు పక్షములను, మాసములను కూడా కలిపిన—మాఘమాసప్రయుక్త ఫాల్గుణమాసే—కృష్ణపక్ష ప్రయుక్త శుక్లపక్షే—అమాప్రయుక్త ప్రతిపత్తిథౌ" అను విధమున మిగిలిన వాటికి ఊహించి చెప్పవలెను.

(7) "వాసరే" అను చోట—

| | | |
|---|---|---|
| ఆదివారము నాడు | — | భాను వాసరే |
| సోమవారము నాడు | — | ఇందు వాసరే |
| మంగళవారము నాడు | — | జయ వాసరే |
| బుధవారము నాడు | — | సౌమ్య వాసరే |
| గురువారము నాడు | — | గురు వాసరే |
| శుక్రవారము నాడు | — | భృగు వాసరే |
| శనివారము నాడు | — | స్థిర వాసరే |

—అని చెప్పవలెను.

(8) "శ్రీమాన్" ఇత్యాదులయందు—ఉదహరింపబడిన పదములలో స్త్రీలు వాడదగు పదములు క్రింద వ్రాయబడుచున్నవి.

| ఉదహరింపబడిన పదములు | భర్తగలవారు ఉపయోగింపదగిన పదములు | భర్తలేనివారు ఉపయోగింపదగిన పదములు |
|---|---|---|
| శ్రీమాన్ | శ్రీమతి | పుణ్యవతి |
| గోత్రః | గోత్రవతి | గోత్రవతి |
| నామధేయః | నామధేయవతి | నామధేయవతి |
| ధర్మపత్నీసమేతః | (అవసరంలేదు) | (అవసరంలేదు) |
| శ్రీమతః | శ్రీమత్యాః | పుణ్యవత్యాః |
| గోత్రస్య | గోత్రవత్యాః | గోత్రవత్యాః |
| నామధేయస్య | నామధేయవత్యాః | నామధేయవత్యాః |
| ధర్మపత్నీసమేతస్య | (అవసరంలేదు) | (అవసరంలేదు) |

కలశారాధన :

''తదంగ కలశారాధనం కరిష్యే''

నేను చేయు షోడశోపచార పూజాంగముగా కలశారాధన చేయుచున్నానని అక్షతలు, నీళ్ళు వదలిపెట్టవలెను.

''కలశం గంధ పుష్పాక్షతై రభ్యర్చ్య''

పరిశుద్ధమైన నీటితోయున్న రాగి కలశము వెలుపల మధ్యభాగములో చుట్టు మూడుచోట్ల గంధమును-కుంకుమను— అక్షతలను అద్ది, కలశములో పుష్పము వేసి, కుడిచేయి మూతవేసి, ఈ క్రింది మంత్రములను చదువవలెను.

''కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః।
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాస్స్మృతాః।
కుక్షౌతు సాగరా స్సర్వే సప్త ద్వీపా వసుంధరా।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః।
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః॥

తా॥ కలశముయొక్క ముఖమునందు విష్ణువు, కంఠమునందు రుద్రుడు, మూలమునందు బ్రహ్మ, మధ్యభాగమున మాతృగణములు ఆశ్రయించి యుండిరి. కలశలోనున్న జలములందు సాగరములన్నియు సప్తద్వీపములు కలిగిన భూమి, ఋగ్వేదము- యజుర్వేదము- సామవేదము- అథర్వణవేదము, వేదాంగములు సహా సర్వదేవతలు ఆశ్రయించి యున్నారు.

ఆ కలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే
ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే॥

తా॥ (రాక్షసుల బారినుండి కాపాడబడుటకు సోమము) కలశ యందు వచ్చుటకు నిష్పన్నమయి, యజ్ఞములందు సామవేద మంత్రములచేత వృద్ధిని పొందు చున్నది.

(సోమము విధముగానే జలమును ఊహించవలెను.)

ఆపోవా ఇదగ్ంసర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ
ఆపోఽన్నమాపోఽమృతమాప స్సమ్రాడాపో విరాడాప స్స్వరా
డాప శ్ఛందాగ్ంస్యాపో జ్యోతీగ్ం ష్యాపో యజూగ్ం ష్యాపస్సత్య
మాప స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువ రాప ఓమ్॥

తా॥ ఈ కనబడుచున్నదంతయు జలములే। శరీరములన్నియు, ప్రాణములు పశువులు, అన్నము, అమృతము, సూత్రాత్మయగు హిరణ్యగర్భుడు, బ్రహ్మాండమే దేహముగాగల పురుషుడు, స్వయముగా ప్రకాశించు ఈశ్వరుడు, గాయత్ర్యాది ఛందస్సులు, ఆదిత్యాది జ్యోతిస్సులు, యజుర్మంత్రములు, యథార్థకథనము, దేవతలందరు, భూలోకము, భువర్లోకము, సువర్లోకము, అన్నియు జలములు; ప్రణవ ప్రతిపాద్యములు.

గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥

తా॥ ఈ కలశయందు గంగ – యమున - సరస్వతి– కృష్ణవేణి– గోదావరి- నర్మద – సింధు – కావేరి (మొదలయిన నదులు) సన్నిధిని కలిగియుండుగాక ।

కలశోదకేన, దేవమాత్మానం పూజా ద్రవ్యాణిచ సంప్రోక్ష్య

– కలశోదకములను పుష్పముచే దేవునిమీద చల్లి, తనమీద చల్లుకొనవలెను. తరువాత పూజాద్రవ్యము లన్నిటిమీద చల్లవలెను.

ధ్యానమ్ : ఇష్టదేవతా ధ్యాన శ్లోకమును చదివి మూర్తిని చూడవలెను.

(1) ఆ వా హ న :

ఆత్మపూజాంకృత్వా రేచకేన పుష్పాంజలౌ దేవమావాహ్య

గాలిని పీల్చి, ఆత్మయందు ఇష్టదేవతను ధ్యానముచేసి పూజించి, ఆ గాలిని, అంజలిలోని పుష్పములయందు విడుచుచూ, తన ఆత్మయందున్న తన ఇష్టదేవత అంజలిలోని పుష్పములయందు ప్రవేశించినట్లు భావించి – ఈ క్రింది మంత్రములను చెప్పి ఎదురుగా నున్న మూర్తియందు పుష్పాంజలిని యుంచవలెను.

ఓమ్ సహస్ర శీర్షా పురుషః ।
సహస్రాక్ష స్సహస్రపాత్ ।
స భూమిం విశ్వతో వృత్వా ।
అత్య తిష్ఠ ద్దశాఙ్గులం ॥

తా॥ సర్వప్రాణులలో నుండుటచేత, భగవంతుడు అనంత శిరస్సులును, అసంఖ్యేయములగు (లెక్కపెట్టుటకు వీలుకాని) నేత్రములును, అగణ్యములగు

పాదములను, కలవాడై, భూమియందు అంతటను వ్యాపించి భక్తుల - హృదయము నాక్రమించి యున్నాడు.

"స్వాత్మ సంస్థ మజం శుద్ధం త్వా మద్య పరమేశ్వర ।
అరణ్యామివ హవ్యాశం మూర్తా వావాహయా మ్యహమ్॥

— ఇతి పుష్పాంజలిం ప్రతిమాయాం నిక్షిపేత్

తా॥ "ఓ పరమేశ్వర ! అజుడవు - శుద్ధుడవు — నా ఆత్మయందున్నటువంటి వాడవు అయిన నిన్ను, "అరణి" యందు అగ్నిహోత్రుని ఉంచిన విధమున నేను (ఈ) మూర్తి యందు అవాహన చేయుచున్నాను." అని పుష్పాంజలిని ప్రతిమ యందుంచవలెను.

ప్రాణ ప్రతిష్ఠ :

ఈ క్రింది మంత్రమును చెప్పుచు పుష్పములచే స్వామిని అభిమంత్రించి మంత్రాంతమున స్వామిమీద అక్షతల నుంచవలెను.

"ఆం హ్రీం క్రోం శ్రీ దేవతాయాః ప్రాణా
ఇహ ప్రాణాః జీవ ఇహ స్థితః సర్వేంద్రియాణి
వాఙ్మనశ్చక్షు శ్శ్రోత్రజిహ్వా ఘ్రాణప్రాణాః ఇహైవాగత్య
సుఖం చిరం తిష్ఠంతు స్వాహా॥

తా॥ శ్రీ దేవతయొక్క ప్రాణములు - జీవము - సర్వఇన్ద్రియములు - వాక్కు - మనస్సు - నేత్రములు - చెవులు - జిహ్వ - ముక్కు వీట్లకు సంబంధించిన ప్రాణశక్తులు ఇచ్చటకు (ఈ మూర్తివద్దకు) వచ్చి, సుఖముగా, శాశ్వతముగా యుండుగాక :

(2) ఆ స న మ్ :

ఈ క్రింది మంత్రమును చెప్పి ఆసనార్థముగా పుష్పములను ఉంచవలెను.

ఓమ్, పురుష ఏవే దగ్ం సర్వమ్ ।
యద్భూతం యచ్చ భవ్యమ్ ।
ఉతా మృతత్వస్యే శానః ।
యదన్నే నాతి రోహతి ॥

తా॥ ఏ కారణము వలన భగవంతుడు ప్రపంచాతీతుడో ఆ కారణము వలన ఆ భగవంతుడు సర్వ ప్రపంచమునకు సృష్టికర్తయు (భక్తులకు) మోక్షము నొసగు అధిపతియునై యున్నాడు. (అంతయు* పురుషుడు)

''సర్వాంత ర్యామిణే దేవ సర్వ బీజం మయం శుభమ్ ।
స్వాత్మస్థాయ పరం శుద్ధ మాసనం కల్పయా మ్యహమ్ ॥
—''శ్రీరామచంద్రాయనమః ఆసనం సమర్పయామి.

తా॥ పరమేశ్వర । సర్వాంతర్యామివి ; నా ఆత్మయందున్న వాడవు అయిన నీకొరకు నేను, సర్వబీజమయము, శుభప్రదము, ఉత్కృష్టము, శుద్ధము అయిన ఆసనమును కల్పించుచున్నాను. — శ్రీరామచంద్రునకు నమస్కారము. ఆసనము సమర్పించుచున్నాను.

శ్రీరామచంద్రాయ : అనుచోట ఇష్టదేవతానామమును చెప్పవలెను. అన్ని చోట్ల ఈ విధముగానే యూహించి, ఆ యా ఉపచారములను చెప్పవలెను.

(3) పాద్యమ్ : ఈ క్రింది మంత్రములను చెప్పి, స్వామి పాదములందు ఉదకమునుంచి, అట్లుంచబడిన ఉదకములను తీర్థపాత్రలో పోయవలెను.

ఓమ్, ఏతా వానస్య మ హి మా ।
అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః ।
పాదోఽస్య విశ్వా భూతాని ।
త్రిపాదస్యా మృతం దివి ॥

* పురుషః=నవద్వారములతో కూడియున్న దేహమను పురమునందున్నవాడు కనుక పురుషుడు.

తా॥ ఈ భగవంతుని యొక్క సామర్థ్యము పూర్వోక్తమగునట్టి విధమున యైనది. భగవంతుడు పూర్వోక్తమగు పురుషుని కంటె కూడ అధికుడు. ఈ సర్వ జగత్తు భగవంతుని యందేకభాగమై యున్నది. భగవంతుని (మిగిలిన) మూడు యంశలు (భాగములు) ఈ జగత్తున కతీతములై ప్రకాశించుచున్నవి. అంశత్రయము నాశ రహితమైన స్వప్రకాశముగ నున్నది.

''యద్భక్తి లేశ సంపర్కాత్ పరమానంద సంభవః ।
తస్మై తే చరణాబ్జాయ పాద్యం శుద్ధాయ కల్పయే॥

— పాద్యానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

తా॥ ఏ భక్తి లేశ సంపర్కమువలన నే మహదానందము ప్రాప్తించునో అటువంటి పరమేశ్వరుని శుద్ధ పాదపద్మమునకు పాద్యమును కల్పించుచున్నాను.

"పాద్యమయిన తర్వాత శుద్ధ ఆచమనీయమును సమర్పించుచున్నాను" అని ఉద్ధరిణితో ఉదకమును తీసికొని స్వామి నోటియందు సమర్పించి ఆ ఉదకమును తీర్థపాత్రలో యుంచవలెను — ఈ ప్రకారముగా "శుద్ధ ఆచమనీయం సమర్పయామి" అని వచ్చిన ప్రతిచోటను సమానము.

(4) అర్ఘ్యమ్ : ఈ క్రింది మంత్రములను చెప్పి స్వామి హస్తము లందు ఉదకమునుంచి, అట్లుంచబడిన ఉదకమును తీర్థపాత్రలో యుంచవలెను.

ఓమ్, త్రిపా దూర్ధ్వ ఉదైత్పురుషః ।
పాదోఽ స్యేహా భవాత్పునః ।
తతో విష్వ ఙ్వ్యక్రామత్ ।
సా శ నా న శ నే అభి ॥

తా॥ అంశత్రయ విశిష్టుడగు భగవంతుడు, జగత్తునకు అతీతుడై వ్యాపించు చున్నాడు. ఈ భగవంతుని యొక్క నాలుగవ యంశయే, జగత్తునకై ప్రవర్తించెను. తిరిగి జగత్ ప్రవర్తనము తరువాత అనేక రీతులు (ఆకారములు) కలవాడై, చేతనా చేతనముల నుద్దేశించి వ్యాపించెను. భగవంతుని స్వల్పమగు అంశము సర్వజగత్తునకు ఆధారమై ప్రవర్తించుచున్నది. ఈ అంశము కంటే త్రిగుణాధికమగు అంశము స్వప్రకాశాత్మకమై యున్నది. కావున భగవంతుడు అగమ్యమగు మహిమగలవాడని గ్రహించనగును.

"తాపత్రియ హరం దివ్యం పరమానంద లక్షణమ్ ।
తాపత్రియ వినిర్ముక్తం తవాఽర్ఘ్యం కల్పయా మ్యహమ్॥

తా॥ తాపత్రయహరము, పరమానంద లక్షణ స్వరూపము, తాపత్రయ వినిర్ముక్తము అయిన అర్ఘ్యమును నీకు నేను కల్పించుచున్నాను.

(5) ఆచమనీయమ్ : ఈ క్రింది మంత్రములను చెప్పి స్వామి ముఖమునందు (ముఖ ప్రక్షాళనార్థము) ఉదకమునుంచి అట్లుంచబడిన ఉదకమును తీర్థపాత్రలో యుంచవలెను.

ఓమ్, తస్మా ద్విరాడ జాయత ।
విరాజో అధి పూరుషః ।
సజాతో అత్య రిచ్యత
పశ్చాద్భూమి మథో పురః॥

తా॥ పరమాత్మ వలన విరాట్ దేహముదయించెను. తరువాత దేహాభిమాని యగు జీవాత్మ ఉదయించి భూమియొక్క అన్ని పార్శ్వములయందును అనేక జీవులై వ్యాపించెను.

"వేదానా మపి వేదాయ దేవానాం దేవతాత్మనే ।
ఆచామం కల్పయా మీశ శుద్ధానాం శుద్ధి హేతవే॥

తా॥ పరమేశ్వరా ! వేదములకు వేదము అయినటువంటి వాడవు, దేవతలకు ఆత్మ స్వరూపుడవు, శుద్ధులకు శుద్ధిహేతుస్వరూపుడవు అయిన నీకొరకు ఆచమనీయమును కల్పించుచున్నాను.

సూచన : 1. "కల్పించుచున్నాను - అనగా యథాశక్తిగా సిద్ధముచేసి సమర్పించుచున్నాను" అని భావార్థము.

2. "ఆచమనీయము అనగా ముఖప్రక్షాళనార్థజలమని శబ్దకల్పద్రుమము నందు చెప్పబడినది. నోటిని శుభ్రపర్చుటకు యిచ్చు జలమని కొందరి మతము.

(8) పంచామృతమ్ (మధుపర్కమ్) : ఈ క్రింది మంత్రములను చెప్పి, స్వామికి పంచామృతములను గాని, సంభవము కానియెడల ఆవుపాలను గాని స్వామి నోటియందుంచి, ఆ పంచామృతమును లేక పాలను తీర్థపాత్రలో యుంచవలెను.

ఓమ్, మధు వాతా ఋతాయతే మధు క్షరంతి సిన్ధవః
మాధ్వీర్నః స్సంత్వోషధీః
మధునక్త ముతోషసి మధుమత్పార్థి వగ్ం రజః
మధు ద్యౌరస్తునః పితా ।
మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః ।
మాధ్వీ ర్గావో భవంతు నః॥

తా॥ పరబ్రహ్మమునభిలషించు వాయువులు, మాధుర్యముగా అనగా సుఖముగా వీచుగాక ; నదులు మాధుర్యమగు ఉదకమును సంపాదించు గాక ; ఓషధులు మాధుర్యమువలె హితకరములు అగుగాక ; రాత్రియందు మరియు ప్రాతఃకాలమునందు దుమ్ము సైతము మాధుర్యోపేతము అగుగాక ; తంద్రితో సమానమైన ఆకాశము మాధుర్యమగు గాక ; మాకు వనస్పతులు మధు ఫల సమన్వితములు అగుగాక ; సూర్యుడు మాధుర్యము గలవాడు అగుగాక ; మాకు గోవులు మాధుర్యమైన క్షీరములనొసగునవి యగుగాక ।

"సర్వ కాలుష్య హీనాయ పరిపూర్ణ సుఖాత్మకమ్ ।
మధుపర్క మిదం దేవ కల్పయామి ప్రసీద మే ॥

తా॥ ఓ పరమేశ్వర ; సర్వ కాలుష్యహీనుడవగు నీకొరకు పరిపూర్ణ సుఖాత్మకమైన ఈమధుపర్కమును కల్పించుచున్నాను. ప్రసన్నుడవుకమ్ము.

—మధుపర్కానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

సూచన : పంచామృతమ్ = మధుపర్కమ్, అనిప్రకరాజ, కల్పద్రుమము లందు "సమానద్రవ్యయుక్త" శబ్దములుగా వాడబడినవి. పంచామృతమ్ ( = మధుపర్కమ్ ) అనగా, 1 భాగము సితా ( = ఆవుపాలు, శర్కర రెండును కలిపి వండి బిళ్ళలుగా తయారు చేసినది. మిశ్రీయని కొందరు చెప్పెదరు) 1 భాగము ఆవు పెరుగు, 1 భాగము ఆవునెయ్యి, 3 భాగములకు మించునట్లు తేనె, అతిస్వల్పముగా జలము, ఈ అయిదును కలిసినది.

స్నానము నందు సితా గాక, ఆవుపాలను మాత్రమే వాడవలెను. అన్నిటిని కలిపి స్నానము చేయించుటకన్నను విడివిడిగా స్నానము చేయించుట మంచిది.

(7) స్నానము : ఈ క్రింది మంత్రములను చెప్పి స్వామిని పంచామృతములతోను ఉదకములతోను స్నానము చేయించి, ఆ పంచామృతములను ఉదకమును తీర్థపాత్రలో యుంచవలెను.

ఓమ్, యత్పురుషేణ హవిషా ।

దేవా యజ్ఞ మతన్వత ।

వసంతో అస్యా సీ దాజ్యమ్ ।

గ్రీష్మ ఇధ్మ శ్శర ద్ధవిః ॥

తా॥ విబుధులు జీవు డనెడి (పురుష డనెడి) హావిస్సుచే మానస యాగమును చేయు నపుడు ఈ యాగమునకు వసంతాది ఋతువులు సాధనములుగా ప్రవర్తించినవి.

"పరమానన్ద బోధాబ్ధి నిమగ్న నిజమూర్తయే ।
సాఙ్గోపాఙ్గమిదం స్నానం కల్పయామీశ తే పునః॥

తా॥ పరమేశ్వర ! "పరమానన్ద బోధ" యను సముద్రమునందున్నటువంటి సత్య స్వరూపుడవగు నీ కొరకు ఈ సాంగోపాంగ స్నానమును కల్పించుచున్నాను.

—స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

"స్నాన మయిన తర్వాత శుద్ధాచమనమును సమర్పించు చున్నాను" అని ఉద్ధరిణితో ఉదకమును తీసుకొని స్వామి నోటికి సమర్పించి ఆ ఉదకమును తీర్థ పాత్రలో యుంచవలెను. అన్ని చోట్లను ఈ విధముగానే అర్థమును గ్రహించవలెను.

(8) వస్త్ర ద్వయమ్ : ఈ క్రింది మంత్రములను చెప్పి స్వామికి వస్త్రములను--సందర్భము కానపుడు—అక్షతలను సమర్పించవలెను.

ఓమ్, సప్తాస్యా సన్ప రిధయః ।

త్రి స్సప్త సమిధః కృతాః ।

దేవా యద్యజ్ఞం తన్వానాః ।

అబధ్నన్ పురుషం పశుమ్ ॥

తా॥ విబుధులు ఏ మానస యాగమును చేయుచున్నవారై జీవుని యజ్ఞ పశువునిగా నియమించి (ఇతర విషయములలో ప్రవేశింపని అభ్యాసము అలవర్చుకొను నట్లుచేసి) స్వాధీనపరచుకొనిరో అట్టి యీ యజ్ఞమునకు ప్రాణ పంచకము-అహంకారము - బుద్ధియనునవి యేడును పరిధులైనవి. పంచభూతములు-పంచతన్మాత్రలు-పంచజ్ఞానేంద్రియములు - పంచకర్మేంద్రియములు-మనస్సు అను యిరువది యొకటియును సమిధలుగా చేయబడినవి.

1. మాయాచిత్రపటాచ్ఛన్న నిజ గుహ్యోరు తేజసే ।
నిరావరణ విజ్ఞాన వస్త్రం తే కల్పయా మ్యహమ్ ॥

2. య మ్మాశ్రిత్య మహామాయా జగత్సమ్మోహినీ సదా ।
తస్మై తే పరమేశాయ కల్పయా మ్యుత్తరీయకమ్ ॥

తా॥ 1. ఓ నిరావరణ విజ్ఞాన ! మాయాచిత్రపటముచేత కప్పబడిన నిజగుహ్యోరుతేజస్సు గలిగిన నీకొరకు నేను వస్త్రమును కల్పించుచున్నాను.

2. ఎవరిని సర్వదా ఆశ్రయించి, జగత్సమ్మోహినియగు మహామాయ ఉండునో అటువంటి పరమేశ్వరుడవగు నీకొరకు ఉత్తరీయమును కల్పించుచున్నాను.

— వస్త్రధారణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(9) యజ్ఞోపవీతమ్ : ఈక్రింది మంత్రములచే యజ్ఞోపవీతమును, సంభవము కానపుడు అక్షతలను సమర్పించవలెను

ఓమ్, తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ ।
పురుషం జాత మగ్రతః ।
తేన దేవా అయజంత ।
సాధ్యా ఋషయశ్చ యే ॥

తా॥ సర్వ విబుధులు (=సృష్టిసాధనయోగ్యులు-మంత్రద్రష్టలు మానస యజ్ఞము నందు-ముందుగా నుదయించి తమ తమ దేహాములలో నుండెడి జీవాత్మను (పరమాత్మకు) సమర్పించి పూజించిరి.

"యస్య శక్తిత్రయే ణేదం సంప్రోత మఖిలం జగత్ ।
యజ్ఞ సూత్రాయ తస్మైతే యజ్ఞ సూత్రం ప్రకల్పయే ॥

తా॥ ఎవని శక్తిత్రయము (ఇచ్ఛాక్రియా జ్ఞానశక్తులు) చేత ఈ సమస్త జగత్తు సంప్రోతమై యున్నదో అటువంటి యజ్ఞసూత్రుడైన నీకొరకు యజ్ఞసూత్రమును పరికల్పన చేయుచున్నాను.

—యజ్ఞోపవీత ధారణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి,

(10) గంధమ్ : ఈక్రింది మంత్రములచే స్వామికి గంధమును సమర్పించవలెను.

ఓమ్, తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః ।
సంభృతం పృషదాజ్యమ్ ।
పశూగ్ం స్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్ ।
ఆరణ్యా న్గ్రామ్యాశ్చ యే ॥

తా॥ సర్వమును హోమము చేయబడుచుండెడి ఆ మానస యజ్ఞమువలన సంప్రీతుడైన భగవంతుడు పెరుగు-నేయి మొదలయిన భోగ్యజాతమును పశుపక్ష్యాది సృష్టిని ప్రవర్తింపజేసెను.

"పరమానన్ద సౌరభ్య పరిపూర్ణ దిగంతరమ్ ।
గృహాణ పరమం గన్ధం కృపయా పరమేశ్వర ॥

తా॥ పరమేశ్వర ! పరమానన్దమనే సుగంధము భువనభోంతరాళములు వ్యాపించినది. అటువంటి (ఈ) ఉత్కృష్టమైన గంధమును దయతో తీసికొనుము.

(11) అలంకరణమ్ : ఈ క్రింది మంత్రములచే కుంకుమను సమర్పించి ఆభరణములను లేక అక్షతలను సమర్పించవలెను.

ఓమ్, తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః।
ఋచ సామాని జజ్ఞిరే ।।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ ।
యజు స్తస్మా దజాయత ।।

తా॥ మానస యజ్ఞముచే సంతుష్టుడైన భగవంతునిచే, ఋగ్యజుస్సామవేదములును, గాయత్ర్యాది ఛందస్సులు ఉపదేశింపబడినవి.

"స్వభావ సుందరాఙ్గాయ నానాశక్త్యాశ్రయాయతే ।
భూషణాని విచిత్రాణి కల్పయా మ్యమరార్చిత ॥

తా॥ ఓ అమరార్చిత ! స్వభావముచేతనే సున్దర శరీరముగలవాడవు వివిధ శక్తులకు ఆశ్రయుడవు అయిన నీకొరకు విచిత్ర అలంకార వస్తువులను కల్పించుచున్నాను.

(12) పుష్పమ్ : ఈ క్రింది మంత్రములచే పుష్పములను స్వామికి సమర్పించవలెను.

ఓమ్, తస్మా దశ్వా అజాయంత ।
యే కేచో భయా దతః ।
గావోహ జజ్ఞిరే తస్మాత్ ।
తస్మా జ్జాతా అజావయః ॥

తా॥ భగవత్ప్రీతికరమగు ఆ మానస యజ్ఞమువలన, అశ్వాదులు, గో వృషభ ఛాగాదిప్రాణి సృష్టి ప్రవర్తించినది.

''తురీయ వన సమ్భూతం నానాగుణ మనోహరమ్ ।
ఆనంద సౌరభం పుష్పం గృహ్యతా మిద ముత్తమమ్॥

తా॥ మోక్షవనమునందు పుట్టినది, మనోహరమైన వివిధ రంగులతో కూడినది. ఆనందమనే సుగంధము కలిగినది, ఉత్తమమయినది అయిన ఈ పుష్పమును గ్రహింపుము.

(ఇచ్చట ఆయా దేవతలకు సంబంధించిన అష్టోత్తర శతనామపూజను గాని, సహస్రనామ పూజనుగాని చేయవలెను).

(13) ధూపమ్ : ఈ క్రింది మంత్రములచే ధూపమును సమర్పించవలెను. 1. అగురుచెక్క గంధపుపొడి 2. చందనపు చెక్క యొక్క గంధపుపొడి 3. తుంగముస్తలయొక్క గంధపుపొడి 4. పిప్లాక (సిప్లోద అని ప్రసిద్ధిచెందినది) పొడి 5. కస్తూరి, ఈ అయిదును కలిపి వేసిన ధూపము " అమృత ధూపము " అని చెప్పబడును. ఈ ధూపము చాల ప్రభావము కలది.

ఓమ్, య త్పురుషం వ్యదధుః ।
కతి · ధావ్య కల్పయన్ ।
ముఖం కి మస్య కౌ బాహూ ।
కావూరూ పాదా వుచ్యేతే ॥

తా॥ మానస యజ్ఞమునందు భావింపబడిన పురుషునకు ఏయ్యవి ముఖాద్యవయవములుగ భావింపబడినవి ?

''వనస్పతి రసోపేతో గంధాఢ్యో గంధ ఉత్తమః ।
అఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం పరిగృహ్యతామ్॥

తా॥ వనస్పతుల సారముతో కూడుకొన్నట్టిది, విశేషము — ఉత్తమము అయిన సువాసనగలది, సర్వదేవతలు ఆఘ్రాణించ తగినది. అయిన ఈ ధూపమును పరిగ్రహింపుము.

(14) దీపమ్ : ఈ క్రింది మంత్రములచే ఆవునేతిలో గాని, నువ్వుల నూనెలో గాని, వత్తినివేసి దీపమును వెలిగించి స్వామికి చూపవలెను.

ఓమ్, బ్రాహ్మణో స్య ముఖ మాసీత్ ।
బాహూ రాజన్యః కృతః ।
ఊరూ తదస్య యద్వైశ్యః ।
పద్భ్యాగ్ంం శూద్రో అజాయత ॥

తా॥ మానస యజ్ఞమునందు భావింపబడిన ఈపురుషునకు విద్యాది గుణములు ముఖముగను, వీర్యాదిగుణములుబాహువులుగను, వ్యాపారాదిధర్మములు ఊరువులుగను, కృష్యాది గుణములు పాదములుగను, భావింపబడినవి. (పూర్వపు ఋక్కునందలి ప్రశ్నలకు సమాధానముగ, ఈ ఋక్కుయందలి తాత్పర్యము వివరించబడినది.)

"సుప్రకాశో మహాదీపః సర్వత స్తిమిరాపహః ।
సబాహ్యాభ్యన్తరజ్యోతిః దీపోఽయం పరిగృహ్యతామ్ ॥

తా॥ మంచి ప్రకాశవంతమైనది, మహాదీపమని ప్రఖ్యాతిగాంచినది. అంతటను చీకటిని పోగొట్టునది, లోపల వెలుపల జ్యోతిస్వరూపమయినది, అగు ఈ దీపమును పరిగ్రహింపుము.

— ధూపదీపానన్తరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

"ధూపదీపముల అనంతరము శుద్ధ ఆచమనీయమును సమర్పించు చున్నాను" అని ఉదకమును స్వామి నోటియందు సమర్పించి ఉదకమును తీర్థపాత్రలో ఉంచవలెను. తరువాత ఆ దీపమును కళ్ళకు అద్దుకొనవలెను.

(15) నైవేద్యమ్ : నైవేద్యము పెట్టదలచిన వస్తువును పరిశుద్ధమైన పాత్రిలో యుంచి—

ఓమ్, భూర్భువస్సువః । తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య
ధీ మహి । ధియో యోనః ప్రచోదయాత్॥ ఇతి ప్రోక్ష్య ।

తా॥ భూలోకము - భువర్లోకము - సువర్లోకము, ప్రణవ ప్రతిపాద్యములు. ఏ పరబ్రహ్మమాబుద్ధి వృత్తులను చక్కగా తత్త్వ జ్ఞానమునందు ప్రేరేపించునో, అట్టి అంతర్యామియు ప్రేరకుడును అగు దేవుని యొక్క శ్రేష్ఠమైన తేజస్సును ధ్యానము చేయుచున్నారము.

( నేను పై విధముగా ధ్యానించిన తేజస్సు, ఈ నైవేద్యమును దేవ యోగ్యమైనదిగా చేయుగాక ! యని భావించి పై మంత్రిమును చదివిన తర్వాత, నీటిని నైవేద్యము మీద చల్లవలెను. )

( ప గ లు )

ఓమ్, సత్యం త్వర్తేన పరిషించామి – ఇతి పరిషిచ్య

తా॥ సత్పురుషుల కృషి చేత బుట్టిన యన్నమును ( ఋతేన = ) ఉదకము చేత పరిషేచనము చేయుచున్నాను.

* భావన : నైవేద్య పాత్రి చుట్టును సూర్య మండలము వ్యాపించుటకు నీళ్ళచే పరిషేచన చేయుచున్నటుల భావించవలెను.

( పగటి కాలము నందు ఈ మంత్రిమును చెప్పి నైవేద్యము చుట్టు నీళ్ల ధార వదలవలయును. )

---

* సత్యమాపః (తై. ఆ. 10-28) అగ్నిర్వాఋతమ్ (తై. బ్రా. 2-1-11) అగ్నిర్వాఅపామాయతనమ్ ( తై. ఆ. 1-22-2 ) ఆదిత్యస్సత్యమ్ (తై. బ్రా. 2-1-11) ఇత్యాద్యుక్తత్వాత్ సత్యమ్ = ఉదకము; ఋతమ్ = ఉదకము (అన్యత్రోక్తత్వా).

( రాత్రి )

ఓమ్, ఋతం త్వా సత్యేన పరిషించామి – (ఇతి రాత్రౌ)

తా॥ హృదయమును బొందు అమృత స్వరూపమైన నిన్ను (అన్నమును) (సత్యేన =) ఉదకముచేత పరిషేచనము చేయుచున్నాను.

* భావన : నైవేద్య పాత్ర చుట్టును అగ్నిమండలము వ్యాపించుటకు నీళ్ళచే పరిషేచన చేయుచున్నటుల భావించవలెను.

(రాత్రి కాలమునందు ఈ మంత్రమును చెప్పి నైవేద్యము చుట్టు నీళ్ళ ధార వదలవలయును.)

ఓమ్, అమృతమస్తు

అమృతోపస్తరణ మసి ॥

తా॥ (జలము) అమృతములవుగాక (ఓ జలమా! నీవు ప్రాణదేవతకు) నశించని ఆస్తరణము అయితివి.

— "పూర్వాపోశనం సమర్పయామి"

(పూర్వాపోశనమును సమర్పించుచున్నాను అని, ఉదకమును స్వామి నోటియందు సమర్పించి, ఆ ఉదకమును తీర్థపాత్రలో యుంచవలెను.)

ఓమ్, చంద్రమా మనసో జాతః ।
చక్షో స్సూర్యో అజాయత ।
ముఖా దింద్ర శ్చా గ్నిశ్చ ।
ప్రాణా ద్వాయు రజాయత ॥

తా॥ ఈ మానస యజ్ఞమునందు భావింపబడిన పురుషునకు ఆహ్లాదకరత్వాది గుణములు (చంద్రుడు) మనస్సుగా, ప్రకాశాదిగుణములు (సూర్యుడు) నేత్రముగా, పరమైశ్వర్య తేజోరాశ్యాదిగుణములు (ఇంద్రాగ్నులు) ముఖముగా, ప్రాణాధారగుణము (వాయువు) ప్రాణముగా, భావింపబడినవి.

* ఈ గుర్తు వివరము వెనుక "40" పేజీలో క్రింద యున్నది.

''అన్నం చతుర్విధం స్వాదు రసైః షడ్భిః సమన్వితమ్ ।
భక్ష్యభోజ్య సమాయుక్తం నైవేద్యం ప్రతి గృహ్యాతామ్ ॥

తా॥ భక్ష్య-భోజ్య-చోష్య - లేహ్యములనే నాలుగు విధములైన అన్నమును కషాయ-తీపి-ఉప్పు-కారము-చేదు-పులుపు అను షడ్రసములతో కూడిన దానిని నైవేద్యముగా ప్రతిగ్రహించుము.

-ఈ క్రింది "5" మంత్రములను చెప్పుచూ, పుష్ప హస్తములతో అయిదు పర్యాయములు స్వామికి నైవేద్యమును చూపవలెను.

ఓమ్ ప్రాణాయస్వాహా
ఓమ్ అపానాయస్వాహా
ఓమ్ వ్యానాయస్వాహా
ఓమ్ ఉదానాయస్వాహా
ఓమ్ సమానాయస్వాహా

తా॥ ప్రాణదేవతకు ఈ అన్నము చెందునుగాక ।
అపానదేవతకు ఈ అన్నము చెందునుగాక ।
వ్యానదేవతకు ఈ అన్నము చెందునుగాక ।
ఉదాన దేవతకు ఈ అన్నము చెందునుగాక ।
సమానదేవతకు ఈ అన్నము చెందునుగాక।

-''మధ్యే మధ్యే పానీయం సమర్పయామి'' ( = "స్వామి భోజన మధ్యలో ఉదకమును సమర్పించుచున్నాను" అని, ఉదకమును స్వామి నోటియందు సమర్పించి ఆ ఉదకమును తీర్థపాత్రలో యుంచవలెను.)

ఓమ్ అమృతాపిధానమసి

తా॥ (ఓ జలమా! నీవు) నశించని ఆచ్ఛాదకమైనదానవు అయితివి.

"ఉత్తరాపోశనం సమర్పయామి" (= "ఉత్తరాపోశనమును సమర్పించుచున్నాను" అని, ఉదకమును స్వామినోటియందు సమర్పించి, ఆ ఉదకమును తీర్థ పాత్రలో యుంచవలెను.)

"శుద్ధ ఆచమనీయం సమర్పయామి" అని పూర్వమువలె చేయవలెను.

(16) తాంబూలమ్ : ఈ క్రింది మంత్రములచే తాంబూలమును సంభవము కానపుడు అక్షతలను సమర్పించవలెను.

ఓమ్ నాభ్యా ఆసీదంతరిక్షమ్ ।
శీర్ష్ణోద్యౌ స్సమవర్తత ।
పద్భ్యాం భూమి ర్దిశశ్శ్రోత్రాత్ ।
తథాలోకాగ్ం అకల్పయన్ ॥

తా॥ మానస యజ్ఞమునందు భావింపబడిన పురుషునకు విశాలావకాశ రూపమగు అంతరిక్షము నాభిగను, సుఖప్రదమగు ద్యు (స్వర్గ) లోకము శిరస్సుగను, ధారణార్థమగు భూలోకము పాదముగను, శ్రవణకారణములగు దిక్ప్రదేశములు శ్రోత్రములుగను, ఈ ప్రకారము లోకములు భావింపబడినవి.

"పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతమ్ ।
ముక్తాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥

తా॥ పోకచెక్కలు, పచ్చకర్పూరము, ముక్తాచూర్ణము, తమలపాకులతో కలసిన తామ్బూలమును ప్రతిగ్రహింపుము.

(17) నీరాజనమ్ : హారతి కర్పూరమును వెలిగించి ప్రక్కన కొద్దిగా ఉదకమునుకూడా యుంచి ఘంటానాదమును చేయుచూ ఈ క్రింది మంత్రములచే స్వామికి హారతిని యివ్వవలెను.

ఓమ్ వేదాహమేతం పురుషం మహాన్తమ్
ఆదిత్య వర్ణం తమసస్తు పారే
సర్వాణి రూపాణి విచిత్య ధీరః
నామాని కృత్వాఽభి వదనుయదాస్తే ॥

తా॥ ఏ పరమేశ్వరుడు, సృష్టికి నామ రూపములను కల్పించి సర్వోత్కృష్టుడై, స్వయం ప్రకాశమానుడై, స్థిరుడై యున్నాడో అట్టి పరమేశ్వరుని ధ్యానముచే తెలుసుకొనుచున్నాను.

"చంద్రాదిత్యౌచధరణీ విద్యు దగ్నిస్త ధైవచ ।
త్వమేవసర్వజ్యోతింషి ఆర్తిక్యం ప్రతిగృహ్యతామ్ ॥

తా॥ చంద్రుడు - సూర్యుడు — భూమి - విద్యుత్ - అగ్ని మొదలుగాగల సర్వజ్యోతి స్వరూపుడవైన నీవు హారతిని ప్రతిగ్రహించెదవుగాక ।

ఓమ్ సమ్రాజం చ విరాజం చా భి శ్రీర్యాచనో గృహే ।
లక్ష్మీ రాష్ట్రస్య యాముఖే తయామాసగ్ం సృజామసి॥

తా॥ నేనుండు గృహంబునను, నేనుండు దేశమునందును, సంపదను కలుగజేసి, అనేక విధముల, మిక్కిలి ప్రకాశించువానినిగా నన్ను జేయుము.

—నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి (= దీపము పళెళ ఇచ్చట చేయునలెను.)

(18) మన్త్రపుష్పమ్ : ఈ క్రింది మంత్రములచే దక్షిణతో సహా పుష్పములను స్వామి పాదములవద్ద ఉంచవలెను.

ఓమ్, ధాతా పురస్తాద్య ముదాజహార ।
శక్రః ప్రవిద్వా న్ప్రదిశశ్చ తస్రః ।
తమేవం విద్వా నమృత ఇహ భవతి ।
నాన్యః పంథా అయనాయ విద్యతే ॥

తా॥ ప్రథమ పురుషుడగు ధాత, ఇంద్రుడు మొదలగు జ్ఞానులు పూర్వకాలము నందు ఏ పరమేశ్వరుని (ఇందుదహరింపబడిన విరాట్పురుషుని) ధ్యానముచే తెలిసికొని ప్రసిద్ధిని పొందిరో ఆ పరమేశ్వరుని, తెలుసుకొనిన పురుషుడు ఈ జన్మమునందే అమృతత్వమును బొందును. అమృతత్వ ప్రాప్తికి పరమేశ్వరుని ధ్యానముకంటె వేరగు సాధనములేదు.

"శ్రుతిభిః స్మృతిభిర్దివ్యైః లౌకికైర్వచనైరపి ।
మంత్రితం కుసుమోపేతం మంత్రపుష్పం సమర్పయే ॥"

తా॥ శ్రుతులచేత, స్మృతులచేత, దివ్యములైన లౌకిక వచనములచేత మంత్రించబడిన, పుష్పముతో కూడిన మంత్రపుష్పమును సమర్పించుచున్నాను.

ఓమ్, ఓం తద్బ్రహ్మ। ఓం తద్వాయుః। ఓం తదాత్మా। ఓం తత్సత్యం।
ఓం తత్సర్వం। ఓం తత్పురోర్నమః । అన్తశ్చరతి భూతేషు
గుహాయాం విశ్వమూర్తిషు। త్వం యజ్ఞ స్త్వం వషట్కార
స్త్వ మింద్ర స్త్వగ్ం రుద్ర స్త్వం విష్ణు స్త్వం
బ్రహ్మ త్వం ప్రజాపతిః ।

త్వం త దాప ఆపో జ్యోతీ రసో మృతం బ్రహ్మ
భూ ర్భువ స్సువ రోమ్॥

తా॥ ప్రణవ ప్రతి పాద్యము, వేదాంతవేద్యము అగు వస్తువు (మిక్కిలిగొప్పది) బ్రహ్మ, ప్రణవ ప్రతిపాద్యమగు ఆ వస్తువే వాయువు. ప్రణవ ప్రతిపాద్య మగు ఆ వస్తువే జీవుడు. ప్రణవ ప్రతిపాద్యమగు ఆ వస్తువే సత్యము. ప్రణవ ప్రతిపాద్యమగు ఆ వస్తువే విస్తీర్ణమగు బ్రహ్మాండమునకు కారణము. (అందువలన) ఆ వస్తువునకు నమస్కారము. (ఇట్టి బ్రహ్మము) నానావిధ శరీరములుగల ప్రాణులందు, హృదయ పుండరీక మధ్యమునందు సంచ రించుచున్నది. (ఓ పరమేశ్వరా !) నీవు, నానావిధ క్రతుస్వరూపుడవు: నీవు వషట్కారము; నీవే ఇంద్రుడవు; నీవే రుద్రుడవు; నీవే విష్ణువు; నీవే బ్రహ్మవు; నీవే విరాట్పురుషుడవు; నీవే ప్రసిద్ధమగు బ్రహ్మాండము; నీవే నద్యాది గతములగు జలములు; నీవే (సముద్రగతమగు) జలములు; నీవే సూర్యాదులకుగల తేజస్సు; నీవే మధురాది రసము; నీవే అమృతము; నీవే వేదరాశివి; నీవే భూర్భువస్సువర్లోక స్వరూపుడవు; (నీవే) ఓంకార రూపుడవగు శబ్ద బ్రహ్మవు.

(ఈ మంత్రమునందు పాఠ భేదములు కలవు.)

(19) ఫలసమర్పణమ్ : ఈ క్రింది మంత్రములచే లభ్యమయిన ఫలమును సమర్పించవలెను.

1. ఇదం ఫలం మయాదేవ స్థాపితం పురత స్తవ ।
తేన మే సఫలావా ప్తి ర్భవే జ్జన్మని జన్మని ॥

2. ఫలేన ఫలితం సర్వం త్రైలోక్యం సచరాచరమ్ ।
తస్మాత్ఫల ప్రధానేన సఫలాశ్చ మనోరథాః॥

తా॥ 1. ఓ పరమేశ్వర! నాచేత ఈ ఫలము నీముందు యుంచబడి నది. దానిచేత అనేక జన్మల నా జీవితము సఫలమవును గాక !

2. "చరాచరాత్మకమయిన ముల్లోకములందు ఫల ప్రదానముచే సర్వము లభించును" అను విధి ననుసరించి ఈ ఫలప్రదానముచేత నా మనోరథము లన్నియు సఫలములవుగాక !

(20) పుష్పాంజలి : ఈ క్రింది మంత్రముచేత పుష్పాంజలిని స్వామికి సమర్పించవలెను.

''నమస్తే పుండరీకాక్ష నమస్తే హ్యమరప్రియ ।
నమస్తే కమలాకాన్త వాసుదేవ నమోస్తుతే ॥

తా॥ పుణ్డరీకాక్షునకు నమస్కారము. అమరప్రియునకు నమస్కారము. కమాలాకాన్తునకు నమస్కారము. వాసుదేవునకు నమస్కారము.

(21) ఆత్మ ప్రదక్షిణ : అక్షతలు తీసుకొని తన చుట్టు మూడు సార్లు ప్రదక్షిణమును చేయవలెను,

''యానికానిచ పాపాని జన్మాంతరకృతానిచ ।
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోఽహం పాపకర్మాహం పాపాత్మాపాపసంభవః ।
త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ॥
అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన ॥

—ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి.

తా॥ ఈ జన్మమందును, జన్మాంతరములందును ఎన్నెన్నిపాపములను చేసితినో ఆ పాపములన్నియు ఈ ప్రదక్షిణమును చేయుటలో ప్రతి అడుగు అడుగునందు నశించుచున్నవి.

ఓ పరమేశ్వర ! శరణాగతవత్సల; నేను పాపిని, పాపకర్ముడను, పాపాత్ముడను, పాపకర్మలచే పుట్టినవాడను. ఇటువంటి నన్ను కృపగలిగిన వాడవయి రక్షింపుము. నాకు అన్యథా దిక్కులేదు. నీవే నాకు దిక్కు. ఆకారణం వలన ఓ జనార్దన ! కారుణ్యభావముచేత నన్ను రక్షించు ! రక్షించు ! !

— "ఆత్మప్రదక్షిణ నమస్కారమును సమర్పించుచున్నాను" అని అక్షతలను స్వామి పాదములయందుంచవలెను.

(22) విశేషోపచారములు : ఈ క్రింది మంత్రములను చెప్పుచు అక్షతలను, పుష్పములను స్వామికి సమర్పించవలెను.

1. ఛత్రం సమర్పయామి (= గొడుగును సమర్పించుచున్నాను)

2. చామరం వీజయామి (= విసనకర్రను వీచుచున్నాను)

3. నృత్యం దర్శయామి (= నృత్యమును చూపించుచున్నాను)

4, గీతం శ్రావయామి (=సంగీతమును వినిపించుచున్నాను)

5. వాద్యం ఘోషయామి (=మంగళ వాయిద్యమును వాయించుచున్నాను)

6. సమస్త భక్త్యోపచార, రాజోపచారాన్ సమర్పయామి ( = సమస్త భక్త్యోపచారములను, రాజోపచారములను సమర్పించుచున్నాను.

(23) పూజాఫల సమర్పణమ్ : ఈ క్రింది రెండుమంత్రముల చేత రెండు పర్యాయములు అక్షతలను- ఉదకమును, స్వామికి సమర్పించవలెను.

1. యస్య స్మృత్యాచ నామోక్త్యా తపఃపూజా క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవన్దే తమచ్యుతమ్ ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వర ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥

—అనయా ధ్యానావాహనాది షోడశోపచారపూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీరామచంద్రః సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు.

2. ఏ తత్ఫలం తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥

తాత్పర్యము : ఏ పరమేశ్వరునైతే స్మరించినను, నామోచ్చారణ చేసినను, తపః పూజా కిృయాదులయందు, అల్పత్వము, వెంటనే సంపూర్ణత్వమవునో అటువంటి ఫలమును యిచ్చు అచ్యుతునకు నమస్కరించుచున్నాను.

ఓ పరమేశ్వర ! నాచేత చేయబడిన పూజ, మంత్రహీనము - క్రియాహీనము-భక్తిహీనము అయియున్నది. ఓ పరమేశ్వర ! అటువంటి పూజ (పై విధమున అచ్యుతునకు నమస్కరించుటచే) నీకు సంపూర్ణమయినది యగునుగాక !

నాచేత చేయబడిన ధ్యానావాహనాది షోడశోపచార పూజచేత సర్వాత్మకుడయిన శ్రీరామచంద్రుడు సుప్రీతుడు, సుప్రసన్నుడు, వరదుడు అవుగాక !

"శ్రీరామచంద్రః" అనుచోట ఇష్టదేవతా నామమును జేర్చవలెను.

2. ఈ పూజాఫలము "ఓమ్ తత్సదితి నిర్దేశః" (భ. గీ. 17-23) అని చెప్పబడిన విధమున, "తత్" శబ్దవాచ్యుడు, "సత్" శబ్దవాచ్యుడు "ప్రణవ" శబ్దవాచ్యుడు అయిన "పరబ్రహ్మ"కు అర్పణమగుగాక !


వివరణ : ఈ విధముగా పరమేశ్వరునకు పూజా ఫల సమర్పణమే యధార్థమయిన పూజ, ముందు చేయబడిన ఉపచారములు "పూజాంగములు" అని పెద్దల అభిప్రాయము.

—తరువాత తీర్థపాత్రయందుంచబడిన తీర్థమును ఈ క్రింది మంత్రముచే మూడు పర్యాయములు స్వీకరించవలెను.

(24) తీర్థ ప్రాశనము

"అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణమ్ ।
సమస్త పాపక్షయకరం శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభమ్॥

తాత్పర్యము : అకాల మృత్యు హరణమైనది, సర్వవ్యాధి నివారణమైనది, సమస్త పాపక్షయకరమైనది, పావనమైనది, శుభ (కర) మైనది యగు శ్రీపరమేశ్వర పాదోదకమును (స్వీకరించుచున్నాను.)



"ఓం హరిః ఓం తత్సత్"

"పరమేశ్వరార్పణమస్తు"

"శుభమస్తు"

## అనుబంధమ్

# పురుషసూక్తమ్

సహస్రశీర్షా పురుషః । సహస్రాక్షస్సహస్రపాత్ । స భూమిం విశ్వతో
వృత్వా । అత్యతిష్ఠద్దశాంగులమ్ । పురుష ఏవేదగ్ం సర్వం । యద్భూతం
యచ్చ భవ్యమ్ । ఉతామృతత్వస్యేశానః । యదన్నేనాతిరోహతి । ఏతావానస్య
మహిమా । అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః । పాదోస్య విశ్వా భూతాని । త్రిపాద
స్యామృతం దివి । త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదోస్యేహా భవాత్పునః ।
తతో విష్వఙ్వ్యక్రామత్ । సాశనానశనే అభి । తస్మాద్విరాడజాయత । విరాజో
అధిపూరుషః । స జాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమిమథో పురః ॥ యత్పురు
షేణ హవిషా । దేవా యజ్ఞమతన్వత । వసంతో అస్యాసీదాజ్యం । గ్రీష్మ
ఇధ్మశ్శరద్ధవిః । సప్తాస్యాసన్ పరిధయః । త్రిస్సప్త సమిధః కృతాః । దేవా
యద్యజ్ఞం తన్వానాః । అబధ్నన్ పురుషం పశుం । తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ ।
పురుషం జాతమగ్రతః ॥ తేన దేవా అయజంత । సాధ్యా ఋషయశ్చ యే ।
తస్మాద్యజ్ఞాత్సర్వహుతః । సంభృతం పృషదాజ్యం । పశూగ్ంస్తాగ్ంశ్చక్రే వాయ
వ్యాన్ । ఆరణ్యాన్ గ్రామ్యాశ్చ యే । తస్మాద్యజ్ఞాత్సర్వహుతః । ఋచస్సా
మాని జజ్ఞిరే । ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ । యజుస్తస్మాదజాయత । తస్మా
దశ్వా అజాయంత । యే కే చోభయాదతః । గావో హ జజ్ఞిరే తస్మాత్ । తస్మా
జ్జాతా అజావయః । యత్పురుషం వ్యదధుః । కతిధా వ్యకల్పయన్ । ముఖం
కిమస్య కౌ బాహూ । కావూరూ పాదా వుచ్యేతే । బ్రాహ్మణోఽస్య ముఖమా
సీత్ । బాహూ రాజన్యః కృతః । ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం
శూద్రో అజాయత । చంద్రమా మనసో జాతః । చక్షోః సూర్యో అజాయత ।
ముఖాదింద్రశ్చాగ్నిశ్చ । ప్రాణాద్వాయురజాయత । నాభ్యా ఆసీదంతరిక్షం ।
శీర్ష్ణో ద్యౌస్సమవర్తత । పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్ । తథా లోకాగ్ం అకల్ప
యన్ ॥ వేదాహమేతం పురుషం మహాంతం । ఆదిత్యవర్ణం తమసస్తుపారే ।
సర్వాణి రూపాణి విచిత్య ధీరః । నామాని కృత్వాఽభివదన్ యదాస్తే । ధాతా
పురస్తాద్యముదాజహార । శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః । తమేవం విద్వా

నమృత ఇహ భవతి । నాన్యపంథా అయనాయవిద్యతే । యజ్ఞేన యజ్ఞమయ
జన్తదేవాః । తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ । తేహ నాకం మహిమానస్స
చంతే । యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః । (పూరుషః పురోగ్రతో జాయత
కృతో కల్పయన్నాసన్ ద్వేచ) ॥

అద్భ్యస్సంభూతః పృథివ్యైరసాచ్చ । విశ్వకర్మణస్సమవర్తతాధి । తస్య
త్వష్టా విదధద్రూపమేతి । తత్పురుషస్య విశ్వమాజానమగ్రే । వేదాహమేతం
పురుషం మహాంతం । ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ । తమేవం విద్వా
నమృత ఇహ భవతి । నాన్యః పంథా విద్యతేఽయనాయ । ప్రజాపతిశ్చరతి
గర్భే అన్తః । అజాయమానో బహుధా విజాయతే । తస్య ధీరాః పరిజానన్తి
యోనిమ్। మరీచీనాం పదమిచ్ఛంతి వేధసః । యో దేవేభ్య ఆతపతి । యో
దేవానాం పురోహితః । పూర్వో యో దేవేభ్యో జాతః । నమో రుచాయ
బ్రాహ్మయే । రుచం బ్రాహ్మం జనయంతః । దేవా అగ్రే తదబ్రువన్ ।
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్ । తస్య దేవా అసన్ వశే । హ్రీశ్చతే లక్ష్మీశ్చ
పత్న్యౌ । అహోరాత్రే పార్శ్వే । నక్షత్రాణి రూపమ్ । అశ్వినౌ వ్యాత్తం ।
ఇష్టం మనిషాణ । అముం మనిషాణ । సర్వం మనిషాణ ।

ఓం తచ్ఛం యోరావృణీమహే । గాతుం యజ్ఞాయ । గాతుం యజ్ఞపతయే ।
దైవీ స్వస్తిరస్తునః । స్వస్తి ర్మానుషేభ్యః । ఊర్ధ్వం జిగాతు భేషజమ్ । శంనో
అస్తు ద్విపదే । శం చతుష్పదే ॥

ఓం శాంతి శాంతి శాంతిః

ఏవం

పురుషసూక్తమ్ సమాప్తమ్

# శ్రీ సూక్తమ్

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజామ్ । చంద్రాంహిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ । తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామి నీమ్ । యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహమ్ । అశ్వ పూర్వాం రథ మధ్యాం హస్తినాద ప్రబోధినీమ్ । శ్రియం దేవీ ముపహ్వయే శ్రీర్మా దేవీ జుషతామ్ । కాం సోస్మితాం హిరణ్య ప్రాకారామార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీమ్ । పద్మే స్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్ । చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియంలోకే దేవజుష్టా ముదారామ్ । తాం పద్మనీమీం శరణమహం ప్రపద్యే అలక్ష్మీర్మే నశ్యతాం త్వాంవృణే । ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః । తస్య ఫలాని తపసానుదంతు (రి) మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః । ఉపైతు మాం దేవ సఖః కీర్తిశ్చ మణినా సహ । ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్ కీర్తి మృద్ధిం దదాతుమే । క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీన్నాశయామ్యహమ్ । అభూతిమసమృద్ధిం చ సర్వాన్నిర్ణుద మే గృహాత్ । గంధద్వారాం దురా ధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ । ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహో పహ్వయే శ్రియమ్ । మనసః కామమాకూతిం వాచస్సత్యమశీమహి । పశూ నాగ్ం రూపమన్నస్య మయి శ్రీ శ్రయ తాం యశః । కర్దమేన ప్రజా భూతా మయి సంభవ కర్దమా । శ్రియం వాసయ మే కులే మాతరం పద్మమాలినీమ్ । ఆప స్సృజంతు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే । నిచ దేవీం మాతరం శ్రియం వాసయ మే కులే । ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలి నీమ్ । సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ । ఆర్ద్రాం యః కరిణీం యష్టిం పింగళామ్ పద్మమాలినీమ్ । చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ । తాంమ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామి నీమ్ । యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యోశ్వాన్ విందేయం పురు షానహం ।

యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయాదాజ్య మన్వహమ్ । శ్రియః పంచదశర్చంచ శ్రీకామ స్సతతంజపేత్ । ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః । ఋషయస్తే త్రయః పుత్రాస్స్వయం శ్రీదేవి దేవతా । పద్మాననే పద్మఊరు పద్మాక్షీ పద్మసంభవే । త్వం మాం భజస్వ పద్మాక్షీ యేన సౌఖ్యం లభామ్యహం । అశ్వదాయిచ గోదాయి ధనదాయి మహాధనే । ధనంమేజుషతాందేవి సర్వకామార్థ సిద్ధయే । పుత్రపౌత్ర ధనంధాన్యం హస్త్యశ్వాజావిగోరథం । ప్రజానాం భవసిమాతా, ఆయుష్మంతం కరోతుమాం । చంద్రాభాం లక్ష్మీ మీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీం । చంద్రసూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీ ముపాస్మహే । ధనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యో ధనం వసుః । ధనమింద్రో బృహస్పతిర్వరుణం ధనమశ్నుతే । వైనతేయ సోమం పిబ సోమం పిబతు వృత్రహా । సోమంధనస్య సోమినో మహ్యం దదాతు సోమిని । నక్రోధో నచమాత్సర్యం నలోభో నా శుభామతిః । భవంతి కృత పుణ్యానాం భక్తానాం శ్రీ సూక్తం జపేత్సదా । వర్షంతుతే విభావరిదివో అభ్రస్య విద్యుతః । రోహంతు సర్వబీజాన్యవబ్రహ్మ ద్విషోజహి । పద్మ ప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి । విశ్వప్రియే విష్ణు మనోను కూలే త్వత్పాదపద్మం మయిసన్నిధత్స్వ॥

"యాసాపద్మాసనస్థా విపుల కటితటీ పద్మపత్రాయతాక్షి ।
గంభీరావర్తనాభి స్తనభరణమితా శుభ్రవస్త్రోత్తరీయా ।
లక్ష్మీర్దివ్యై ర్గజేంద్రైర్మణిగణ ఖచితై స్స్నాపితా హేమకుంభైః ।

నిత్యంసాపద్మహస్తా మమవసతుగృహే సర్వమాంగళ్యయుక్తా

'లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీం ।
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం ।
శ్రీమన్మందకటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం ।
త్వాంత్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం"॥

సిద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ । శ్రీర్లక్ష్మీర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమసర్వదా । వరాంకుశౌ పాశమభీతిముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థాం । బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాం భజేహ మంబాం జగదీశ్వరీంతాం । సర్వమంగళ । మాంగళ్యే శివే సర్వార్థ సాధకే । శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥

శ్రీ సూక్తం సమాప్తం

# మంత్ర పుష్పం

సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్ । విశ్వం నారాయణం దేవమక్షరం పరమం పదమ్ । విశ్వతః పరమాం నిత్యం విశ్వంనారాయణగ్ం హరిమ్ । విశ్వమేవేదం పురుష స్తద్విశ్వ ముపజీవతి । పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్ । నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్ । నారాయణ పరోజ్యోతి రాత్మానారాయణః పరః । నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణ పరః । నారాయణ పరోధ్యాతాధ్యానం నారాయణః పరః । యచ్చకించి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేపివా । అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః ॥ అనంతమవ్యయం కవిగ్ం సముద్రేంతం విశ్వశంభువమ్ । పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్ । అధో నిష్ట్యా వితస్త్యాంతే నాభ్యా ముపరితిష్ఠతి । జ్వాలమాలాకులంభాతి విశ్వస్యాయతనం మహత్ । సంతతగ్ం శిలాభిస్తు లంబత్యాకోశసన్నిభం । తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితం । తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః । సోఽగ్రభుగ్విభజంతిష్ఠన్నాహార మజరః కవిః । తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయ స్తస్యసంతతా । సంతాపయతి స్వం దేహమాపాద తలమ స్తకః । తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః । నీలతోయద మధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా । నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వ త్యణూపమా । తస్యాః శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః ॥ స బ్రహ్మ స శివ స్సహరి స్సేంద్ర స్సోఽక్షరః పరమ స్స్వరాట్ ॥

ఓం రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే । నమో వయం వై శ్రవణాయ కుర్మహే । స మేకామాన్ కామకామాయ మహ్యం । కామేశ్వరో వై శ్రవణోద దాతు । కుబేరాయ వై శ్రవణాయ । మహారాజాయ నమః । ఓం తద్బ్రహ్మ । ఓం తద్వాయుః । ఓం తదాత్మా । ఓం తత్సత్యం । ఓం తత్సర్వం । ఓం తత్పురోర్నమః । అంతశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు । త్వం యజ్ఞ స్త్వం వషట్కార స్త్వ మింద్ర స్త్వం రుద్ర స్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం

ప్రజాపతిః । త్వం తదాప ఆపోజ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్।
అద్భుతం విష్ణవే నమం [illegible] । [illegible] । యజ్ఞ [illegible] ప్రతి
తిష్ఠతి । [illegible] । [illegible] । [illegible] । ప్రతిష్ఠాయ
స్వాహా । ఓం [illegible] విష్ణు
ప్రచోదయాత్॥



మంత్ర పుష్పము సమాప్తము